# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


లోపలి పేజీలో



వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం..!


విజయవాడ | సంపుటి:13 | సంచిక:262 | గురువారం | ఫిబ్రవరి 27, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-


published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# శంభో శివ శంకర...



-తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..
-శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు..
-శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

మహాదేవుడి మహా శివరాత్రి వేడుక అంటే భక్తులకు మహదానందం. పచ్చితోలు కట్టుకుని, పామును మెడలో వేసుకుని, రుద్రభూమిలో వసించే శంకరుడు ఢాంబిక, ఢంబాలకు వ్యతిరేకుడు. పైకి భక్తి, లోన కుయుక్తి ప్రదర్శించే కపట భక్తులపాలిట ఆదిదేవుడు ప్రళయ భయంకరుడు. గరళాన్ని కంఠంలో దాచుకున్న శివుడు నిజమైన భక్తుల పాలిట సరళ హృదయుడు. ఆ భోళా శంకరుడు, భక్త జన వరదుడు పరమేశ్వరుడి మహా శివరాత్రి వేడు కలు వాడ వాడల్లోని గుడుల్లో కన్నుల పండు వగా, అత్యంత భక్తి ప్రదంగా సాగుతు న్నాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శైవక్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మర ణతో మార్మో గాయి. తెల్లవారుజామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.



2



# రాజారెడ్డి ఐ సెంటర్ ను ప్రారంభించిన వైయస్ జగన్

-తాత రాజారెడ్డి పేరుతో అత్యాధునిక హాస్పటల్
-10 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం
-జగన్ చూసేందుకు భారీగా వచ్చిన జనం
-ఆనందంగా ప్రతి ఒక్కరిని పలకరించిన జగన్
-కాబోయే సీఎం అంటూ నినాదాల హోరు

ప్రజాభూమిప్రతినిధి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ తన నియోజకవర్గం పులివెందు లలో రెండోరోజైన నేడు రూ. 10 కోట్లతో ఆధునికీకరణ చేసిన వైయస్ రాజారెడ్డి నేత్రాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఆసుపత్రిని పులివెందుల ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఆయన ఆస్పత్రి అంతా తిరిగి అక్కడి ఏర్పాట్లను పరిశీలిం చారు. అక్కడే ఉన్న డాక్టర్లతో ఆయన కంటి పరీక్షలు కూడా చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో గత కొన్ని దశాబ్దాలుగా రాజారెడ్డి ఆస్పత్రి సేవలు అందించింది అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఆస్పత్రిలో లోనే పని చేసి రూపాయి వైద్యుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అయితేఈ ఆస్పత్రిని ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ వైద్యశాలకు వైఎస్సార్ ఫౌండేషన్ స్థలం సమకూర్చడంతో పాటు సుమారు రూ. 10 కోట్లు వెచ్చించి నూతన భవనం నిర్మించి, అత్యాధునిక కంటి వైద్య



సేవలు అందించే ఏర్పాట్లు చేశామన్నారు.ప్రముఖ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, వైయస్సార్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ ఆస్పత్రిని అధునికీకరించడం విశేషం అన్నారు. తక్కువ ఖర్చుతో అత్యాధునిక సౌకర్యాలతో ఇక నుంచి ఈ రాజారెడ్డి ఆస్పత్రి కంటి వైద్య సేవలు అందించనుంది అన్నారు. ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఈ ఆపరేషన్లు చేయడం జరుగు తుందన్నారు. అనంతరం అక్కడే ఉన్న సిబ్బందిని అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న సిబ్బంది జగన్ తో సెల్ఫీలు దిగారు.అంతకుముందుగా ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి నుండి బయటికి రాగానే బయట ఉన్న జన సంద్రోహాన్ని చూసి ఆయన ఆనందంగా ప్రతి ఒక్కరిని పలకరిం చారు. ఉన్న ప్రజలు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని నినాదాలు చేశారు. ఎక్కడున్నా వారితో ఆయన సెల్ఫీలు తీసుకుని వారిని ఆనందిం పజేశారు. ఆయనతో కరచాలన చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు.




# దర్గాగా చెరువు స్థలాల కబ్జా...!!!

-ఆక్రమణలకు గురైన పీకేబి సప్లై ఛానల్
-నిద్రావస్థలో ఇరిగేషన్ అధికారులు
-అదే బాటలో మున్సిపల్ మురుగు కాలువలు

2



పూడికతో పేరుకుపోయిన సప్లై ఛానల్



# తమిళనాడులో రాబోయేది ఎన్డిఏ ప్రభుత్వమే : అమిత్ షా


చెన్నై : తమిళనాడులో డిఎంకె ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిప్పులు చెరిగారు. డిఎంకె అవినీతి పార్టీ అని, ఆ పార్టీ నేతలందరూ అవినీతిపరులని తీవ్రస్థాయిలో ఆయన విమర్శించారు. బుధవారం తమిళనాడులోని కోయంబత్తూరు, తిరువన్నమలై, రామనాథ పురం జిల్లా కేంద్రాల్లో బిజెపి కార్యాలయాలను హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'డిఎంకె అవినీతి పార్టీ. ఆ పార్టీ నాయకుల్లో ఒకరు క్యాష్ ఫర్ జాబ్స్ కేసులో, మరొకరు మనీ లాండరింగ్, అక్రమ ఇసుక తవ్వకం కేసులో, ఇంకొకరు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఉన్నారు. అవినీతికి పాల్పడడంలో డిఎంకె నేతలు మాస్టర్ డిగ్రీలు చేశారు' అని అమిత్ షా అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి స్టాలిన్ తమిళనాడుకి నిధులు రావడం లేదని చేస్తున్న ఆరోపణల్ని అమిత్ షా ఖండించారు.

మిగతా 2లో



## రాహుల్, థాకరేలను హిందూ ఓటర్లు బహిష్కరించాలి : కేంద్ర మంత్రిరామ్‌దాస్ అధవాలే

2



# హైదరాబాద్ మెట్రో ఫేజ్-II కు అనుమతి ఇవ్వండి..

-ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి..
-మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి..
-రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
-సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి..
-ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

2

ప్రజాభూమి

## శ్రీకాళహస్తీశ్వర స్వామికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి అనం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డి కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి ఆనం స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి, రాష్ట్ర ప్రజల క్షేమాభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-II కు అనుమతి ఇవ్వండి..

ఢిల్లీ: హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-IIకు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-II కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధాన మంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.* రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

## తమిళనాడులో రాబోయేది ఎన్‌డిఎ ప్రభుత్వమే : అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

గత ఐదేళ్లలో తమిళనాడుకు ఐదు లక్షల కోట్లను కేంద్రం ఇచ్చిందని షా అన్నారు. అలాగే ఈ రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది. దీన్ని అంతమొందించడమే బిజెపి లక్ష్యమని, 2026 ఎన్నికల్లో ఎన్‌డిఎ విజయం సాధిస్తుందని షా జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని ఆయన అన్నారు.

## రాహుల్, థాకరేలను హిందూ ఓటర్లు బహిష్కరించాలి : కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ : కుంభమేళాను సందర్శించనందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, శివసేన (యుబిటి) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరేలను హిందూ ఓటర్లు బహిష్కరించాల్సిందేనని కేంద్ర సామాజిక మంత్రి రామ్‌దాస్ అథవాలే వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్‌గాంధీ, ఉద్ధవ్‌థాకరేలు పదేపదే హిందూమతం గురించి ప్రస్తావిస్తారని, కానీ ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. వారు హిందువులు అయినప్పటికీ కుంభమేళాలో పాల్గనకుండా హిందూమతాన్ని, ప్రతి ఒక్క హిందువుని అవమానించారని అన్నారు. హిందూ ఓటర్లు తప్పకుండా వారిని బహిష్కరించాల్సిందేనని అన్నారు. హిందువుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని వారు కుంభమేళాకు వెళ్లాల్సిందని అన్నారు.



# శంభో శివ శంకర...

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
అనంత కోటి నామాలతో ఆరాధింపబడుతున్న మహదేవుడి మహా శివరాత్రి ఉత్సవాలు విశ్వవ్యాప్తంగా ఉన్న శైవక్షేత్రాల్లో అత్యంత భక్తిప్రదంగా కొనసాగుతున్నాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలు, త్రిలింగ క్షేత్రాలు, అష్టాదశపీఠాలతో పాటు పల్లె పల్లెల్లోని శివాలయాలన్ని శివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని శివాలయాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు మహాశివరాత్రి అంటే ఠక్కున గుర్తుకువచ్చే కొండ కోటప్ప కొండ. కోటప్ప కొండ పై వెలసిన త్రికోటేశ్వర స్వామి దర్శనం కోసం లక్షలాది భక్తులు తరలివచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే స్వామి గా త్రికోటేశ్వరస్వామిని భక్తులు ఆరాధిస్తారు. ఎన్నో విశిష్టతల నిలయంగా ఉన్న కోటప్ప కొండ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో కాకి అనే మాటే వినిపించదు. ఒక్కటంటే ఒక్క వాయసం సైతం కనిపించదు. శివుడు బ్రహ్మచారి గా వెలసిన క్షేత్రం కోటప్ప కొండ. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కలయిక క్షేత్రంగా కోటప్పకొండకు పేరుంది. ఎక్కడా లేని విధంగా తళుక్కున మెరిసే ప్రభలు శివరాత్రి వేడుకలో ఇక్కడ దర్శనమిస్తాయి. మహా భక్తురాలు గొల్ల భామ ఆలయం కోటప్ప కొండ కింద దర్శనమిస్తుంది.

పల్నాడు జిల్లా నరసారావుపేట సమీపంలో ఉన్న కోటప్ప కొండకు ఎంతో పురాణ చరిత్ర ఉంది. ఎన్నో కథనాలు ఉన్నాయి. త్రిమూర్తులు కలిసి వెలసిన గిరి కావడంతో దీనికి త్రికోటేశ్వరస్వామి కోటప్ప కొండగా పేరు సంతరించుకుందని ఆలయ ప్రధాన అర్చకులు అయ్యప్ప గురుకుల్ తెలిపారు. మహిమాన్విత కోటప్ప కొండ విశిష్టతను అయ్యప్ప గురుకుల్, పలువురు భక్తులు వివరించారు.మహా శివరాత్రి సందర్భంగా మహిమాన్విత, మహోన్నత, మహత్తర మహా పుణ్యక్షేత్రం కోటప్ప కొండకు అసంఖ్యాక భక్తులు తరలివచ్చారు. ఎంతో ప్రాధాన్యం ఉన్న కోటప్ప కొండను ఆధ్యాత్మిక క్షేత్రంగా, పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు. కోటప్ప కొండ కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తే స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా పేరొందిన ఏపీ పేరు ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడుతుందని పర్యాటక ప్రేమికులు, భక్తజనులు తెలియజేస్తున్నారు.

జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటి శ్రీశైలం, దక్షిణ కాశీగా పేరు పొందినది కాళేశ్వరం, పంచారామ క్షేత్రం దాక్షారామ. ఈ మూడు శైవ క్షేత్రాలు త్రిలింగ క్షేత్రాలు. ఈ త్రిలింగ దేశ, త్రిలింగ దేవాలయాలతో పాటు ఎన్నో ప్రముఖ దేవాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సిద్దిపేట జిల్లాలో మహత్తర పుణ్యక్షేత్రంగా శ్రీ కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి క్షేత్రం విరాజిల్లుతోంది. శ్రీ కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు.మృత్యుంజయుడైన శివుని పూజిస్తే మృత్యువు దరిచేరదని భక్తుల నమ్మకం. అందుకే భక్తులు మహాశివరాత్రిని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. శ్రీ కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి క్షేత్రంలో భక్తులు ఉపవాస దీక్షలుబూని, ప్రత్యేక పూజలు, అర్చనలు, జాగరణలు చేస్తున్నారు. రుద్రాభిషేకాలు, శివ కల్యాణాలు, జపాలు, స్తోత్రాలు, కీర్తనలు అఖండ దీపారాధనలు, బిల్వ దళార్చనలు, నమక చమక పారాయణలతో ఆలయం శోభిల్లుతోంది. స్వామివారికి గర్భాలయంలో మహాన్యాస పూర్వక అభిషేకంతో పాటు ప్రత్యేక విశేష పూజలు చేస్తున్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మల్లన్న ఆలయంలో పెద్ద పట్నం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. 46 వరుసలతో పంచ రంగులతో పసుపు, కుంకుమ, తెల్ల పిండి , పచ్చ సునేరుతో ఒగ్గు పూజారులు పట్నాన్ని వేశారు. ఈ పట్నంపై నడిచి శివసత్తులు, మల్లన్న భక్తులు తమ భక్తి ప్రపత్తులు ప్రదర్శిస్తున్నారు. పెద్దపట్నం సందర్భంగా తోటబావి ప్రాంగణాన్ని బారికేడ్లతో పకడ్బంధీగా తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా షామియానాలు, చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు చేసి భక్తులకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

కాకతీయుల విజయానికి చిహ్నంగా నిర్మించిన మహత్తర ఆలయం శివకేశవాలయం. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి చిక్లీ నదీ తీరాన ఈ శివకేశవాలయం నిర్మితమైంది. ఈ ఆలయంలో శివకేశవులతో పాటు, రేణుకామాత విగ్రహాలు ఉన్నాయి. ఆలయ నిర్మాణం పరిశీలిస్తే ఆనాటి శిల్పకళా వైభవం ఉట్టిపడుతుంది. ప్రతి ఏడాది మాదిరి ఈ ఏడాది మహాశివరాత్రి వేడుకలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోని చికిలీ నదీ తీరాన శివరాత్రి జాతర, రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

కాకతీయుల కాలం నాటినుంచి భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న శివకేశవాలయం శిథిలావస్థకు చేరుకోవడం పై భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ పట్టించుకోక పోవడంతో గ్రామస్థులు చందాల రూపేణా 40 లక్షల రూపాయలు పోగు చేసి మరమ్మతులు చేపట్టారు. నది ప్రవాహానికి కోతకు గురికాకుండా చుట్టూ భారీ ప్రహరీ నిర్మించి ఆలయాన్ని రక్షించుకున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఇక్కడ నిర్వహిస్తున్న వేడుకలకు వాంకిడి నుంచే కాక చుట్టుపక్కల మండలాలైన కెరమెరి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మహారాష్ట్ర నుంచి సైతం భారీసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి సాయం సంధ్యా సమయంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి చిక్లీ నదీ తీరంలో రథోత్సవ వేడుక ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతర వేడుక ఘనంగా ప్రారంభమైంది.

ఇదే రీతిలో ఎన్నో శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఓం నమఃశ్శివాయ, హర హర మహదేవ శంభో శంకర, భక్త వరదా పాహిమాం, పాహిమాం, రక్షమాం, రక్షమాం ...అంటూ శరణ ఘోష చేస్తూ భక్తులు మహాశివరాత్రి వేడుకలను మహోన్నత రీతిలో నిర్వహించుకుంటున్నారు.




# మార్మోగిన శివనామస్మరణ

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మహాదేవపురం నందు వెలిసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నందు పోటెత్తిన భక్తులు

ప్రజాభూమిపలాస:
వజ్రపుకొత్తూరు మండలం మహాదేవి పురం గ్రామంలో ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ ఉమామహేశ్వర స్వామి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు మరియు భక్తుల కోసం పులిహోర ప్రసాదం మరియు మహాదేవపురం గ్రామ ప్రజలంతా కలిసిఉమామహేశ్వర ఆలయమునందు అన్న ప్రసాదా లతో అంగరంగ వైభవంగా జరిపారు మరియు వజ్రపుకొత్తూరు మండలం బొట్టు పాడు గరుడకండి గోపాలపురం అలాగే చుట్టుప్రక్కల ఉండే గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నివాసంలో కన్నుల పండుగ గా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతి నిధి, జి.కొండూరు
మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆయన స్వగ్రామమైన ఐతవరం గ్రామంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత ఆయన సతీమణి శిరీష,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించి,వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయం ప్రకారం పూజ కార్యక్రమం కొనసాగించారు.అలాగే పరమేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత ఆకాంక్షించారు. లోకమంతా మార్మోగుతున్న శివనామస్మరణతో ఆ భోళా శంకరుడు మీరు కోరుకున్న ప్రతి వరాన్ని ప్రసాదించాలని,మీ ఇంటిల్లిపాదికీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, విజయాన్ని అందివ్వాలని వసంత పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐతవరంలోని ఎమ్మెల్యే వసంత నివాసం కోలాహలంగా మారింది.ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు,వైద్య,ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు,ఏపీ మాదిగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి,విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని),ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం,ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు,కొలికపూడి శ్రీనివాసరావు, శ్రీ రాం రాజగోపాల్,బొండా ఉమామహేశ్వర రావు, మాజీమ ంత్రి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా,ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ,మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల),టీడీపీ నాయకులు,ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, మీడియా సోదరులు, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు



ప్రజాభూమి



## శ్రీదేవి భూదేవి సమేతశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిపూజలో పాల్గొన్నఎమ్మెల్యే పులివర్తినానిదంపతులు..!





ప్రజా భూమి,చంద్రగిరి:

శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామివార్షికబ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం పుష్కరిణి అభిముఖంగా స్వామి, అమ్మవార్లకు బుధవారం స్నపన తిరుమంజనం (పవిత్రస్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని దంపతులు పూజలో పాల్గొన్నారు. ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభట్టర్ నారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం,ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఆలయ పుష్కరణలో నిర్వహించిన చక్రస్నానంలో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠంలో చండీ హెూమము..!





ప్రజాభూమి ,చంద్రగిరి:

తొండవాడపంచాయతీలో ప్రతిష్టించబడి ఉన్నశ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిఅమ్మవారికిఅభిషేకంనిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాల కట్టి బంగారం ఆభరణములు,సువాసనలు గొలిపేపుష్పాలతో అలంకరించి, ధూప, దీప, నైవేద్య, కర్పూర హారతులు ఇచ్చి,ప్రాతఃకాలార్చననిర్వహించిరి. అనంతరంపూజారి సూరి స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు జి.సీతారామ శర్మ బృందం వారిచేచండీ హెూమము,హనుమ గాయత్రి హెూమము, మహా పూర్ణాహుతి, కలశో ద్వాసన, సహస్ర శంఖా షేకముఅలంకారమునిర్వహించి,అర్చన, నైవేద్యము,హారతి ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు. గావించిరి. అనంతరం సాయంత్రం శ్రీ ప్రత్యంగిరా సహస్రనామ అర్చన గావించి,నైవేద్యం హారతి ఇచ్చి,పూజారి శివశంకర్ ప్రసాద్ ,వడ్డీ కాసుల రామమూర్తి నాయుడు తీర్థ ప్రసాదాలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా ఇ.మధుసూధనరెడ్డి, తూపల్లి భరణి కుమార్, కె.చెంచులక్ష్మి,సుబ్రహ్మణ్యం,కే. పద్మావతి, భాస్కర్ రాజు,మస్తాన్ నాయుడు,వెంకటాద్రి నాయుడు,ఎం. శేఖర్,అతిరాల మోహన్,ఎం .సాయి దేవాన్స్,రాయ వెంకట సంపత్ కుమార్ రెడ్డి,రాయ వెంకట చైతన్య,విజయ మోహన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,రెడ్డి శేఖర్,వీరితోపాటులింగాల వెంకటరెడ్డికుమారులుపాల్గొన్నారు.

## శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వరస్వామిదేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు..!



ప్రజాభూమి, చంద్రగిరి:

మహాశివరాత్రి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చంద్రగిరిలోని శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో బుధవారం ఉదయం 3 గం"లకు స్వామివారికిఆలయ ప్రధాన అర్చకులుశైవాగమ పండితులుడాక్టర్ఆర్. శివకుమార్ శర్మ ఆధ్వర్యంలోరుద్రాభిషేకము నిర్వహించి, పట్టు వస్త్రములు కట్టి, సువాసనలుగొలుపే పుష్పాలతో సింగారించి, ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం రుద్ర హెూమము నిర్వహించారు. సాయంత్రం 6 గం"లకుస్వామి అమ్మవార్లను చంద్రగిరి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దారులుగామహంకాళిబాల సుబ్రహ్మణ్యం ఆచారివ్యవహరించిని. అనంతరం ఆలయ అధ్యక్షులు మొక్కల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాత్రి 9 గం"లకుశతరుద్రాభిషేకము నిర్వహిస్తారని, ఆలయంలో భజనలుచేస్తున్న భజన బృందం వారికితేనీరు మరియు పండ్లు పంపిణీనీ జగదీష్ ప్రసాద్ మరియు ఓంకార్ భరత్ రాజ్ వారిచే మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకమునిర్వహించబడునని తెలిపారు. అనంతరం రాత్రి 12 గం"లకులింగోద్భవ అభిషేకం నిర్వహించారు. చిని. అనంతరం ఆలయ అధ్యక్షులు మొక్కల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాత్రి 9 గం"లకుశతరుద్రాభిషేకము నిర్వహిస్తారని, ఆలయంలో భజనలుచేస్తున్న భజన బృందం వారికితేనీరు మరియు పండ్లు పంపిణీనీ జగదీష్ ప్రసాద్ మరియు ఓంకార్ భరత్ రాజ్ వారిచే మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకమునిర్వహించబడునని తెలిపారు. అనంతరం రాత్రి 12 గం"లకులింగోద్భవ అభిషేకం నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా పాఠశాలలలో తెలుగును ప్రోత్సహించాలి

### ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ....

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




2025 -26 విద్యా సంవత్సరం నుండి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తెలుగును ఒక సబ్జెక్టుగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బోధించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటి నుండి పది వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల అన్నింటిలో తెలుగులో బోధించాలని ముఖ్యంగా ఒకటో తరగతి నుండి ఐదు వరకు తెలుగును తప్పనిసరి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే రాజపత్రాలను( జీవో) తెలుగులో విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా న్యాయస్థానాలు కూడా తెలుగులో తీర్పులు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో తెలుగు అకాడమీలను పునరుద్ధరించడంతోపాటు తెలుగు విశ్వవిద్యాలయ ప్రోత్సాహాలను అందజేయాలని అన్నారు. కవులకు పుట్టినిల్లు అయిన కాకినాడలో అధికార భాష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ వేధుల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఎస్. శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శక పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- ఈ 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా భద్రతా చర్యలు
- 112 పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు
- అన్ని పోలింగ్ స్టేషన్లకూ మైక్రో అబ్జర్వర్ల నియామకం
- పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తావులేకుండా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి, ప్రక్రియను పరిశీలించారు. చెక్ లిస్ట్ ప్రకారం సామగ్రి అందుతోందో.. లేదో చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 112 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు విజయవాడ, తిరువూరు, నందిగామలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేదని.. 18 రూట్లలో సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాలు, భద్రతా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. 78,063 మంది ఓటర్లు ఉన్నారని.. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని.. పోలీసు శాఖ ఆధ్వర్యంలో 450 మంది పోలీసు సిబ్బందితో పాటు తక్షణ స్పందన బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు.

### అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్:

అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లు ఉంటారని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లలోని పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సజావుగా పోలింగ్ జరిగేలా చూడటం జరుగుతుందన్నారు. ఈవీఎం కాకుండా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నిక జరగనున్నందున సిబ్బందికి రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల నిర్వహణపై సమగ్ర శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పటిష్ట భద్రతతో బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా కీలక భాగస్వామ్యం అందిస్తోందని.. ఇదేవిధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు, అధికారులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక డ్రోన్లు

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో ప్రజలు దోమల వల్ల అనారోగ్యం పాలవకుండా ఉండేందుకు, విస్తృతంగా యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టడానికి 17 లక్షల రూపాయిల వ్యాయంతో రెండు మలేరియా స్ప్రింగ్ డ్రోన్ లు కొనుగోలు చేసి, బుధవారం ఉదయం రామకృష్ణ పురం బుడిమేర కాలువలో నందు ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న దోమల సమస్యలను అరికట్టేందుకు, ప్రజలు దోమల కాటు వల్ల అనారోగ్య పారిన పడకుండా ఒక వైపు యాంటీ లార్వే మలేరియా ఆపరేషన్స్ చేస్తున్నప్పటికీ, వరదల తర్వాత ఇప్పుడు మీరు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నప్పటికీ, నిల్వ ఉన్న నీళ్లలో దోమలు ఉత్పత్తి చెందకుండా ఉండేందుకు విజయవాడ నగర పాలక సంస్థ రెండు డ్రోన్లను వాటి ద్వారా నిరంతరంగా ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేస్తూ దోమల ఉత్పత్తిని లేకుండా చూసి ఎందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బుడమేరు వరదల తర్వాత ఖాళీ స్థలాలలో బుడమేరు కాలువలో దోమల ఉత్పత్తి ఎక్కువైందని అందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకాను దోమల సమస్యలు ఉన్నందున, ప్రజలు దోమల కాటు వల్ల అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు, నగరపాలక సంస్థ ఇప్పుడు స్వయంగా రెండు డ్రోన్లు కొనుగోలు చేయడం వల్ల యుద్ధ ప్రాతిపదికన దోమల సమస్యలు నివారించేందుకు స్ప్రే చేపడుతున్నారని తెలిపారు.

## వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం..!

- శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగింపు..

-బాదం, ఎండు ద్రాక్ష, నెమలి ఈకల మాలలతో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం..






ప్రజాభూమి,చంద్రగిరి:

శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. ముందుగా కంకణ బట్టార్ నారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తా ళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూప,దీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారా యణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో బాదం, ఎండు ద్రాక్ష, నెమలి ఈకలు, పవిత్రాలు, తులసి, ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకొంటారో వారు సమస్తపాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు. ఈకార్యక్రమంలో చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని దంపతులు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూప రింటెండెంట్ రమేష్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఇతరఅధికారులు,భక్తులు పాల్గొన్నారు.



## టీడీపీ ముస్లిం ల పక్షపాతిగా ఉండాలంటే వక్ఫ్ బిల్లుపై వ్యతిరేకత చూపాలి

### కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి తీసుకొచ్చిన వర్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చట్ట రూపం దాల్చకుండా ఆ చట్టాన్ని ఉపసంధించేలా అడ్డుపడాలి. మా అధ్యక్షుడు జవహర్ ఆలీ




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ముస్లింల పక్షపాతిగా టీడీపీ చెప్పుకోవాలంటే వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో వెనక్కు తీసుకునేలా వ్యవహరించాలని ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ (మా) కోరింది. పార్లమెంట్లో ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఆపగల బలం టీడీపీ కూటమికి ఉందని అందువల్ల ముస్లిం ప్రయోజనాలు కాపాడాలని మా అధ్యక్షుడు మహమ్మద్ జవహర్ అలీ సూచించారు. బుధవారం జేఎన్టీయూ వద్ద ఉన్న మేవా ఫంక్షన్ హాల్లో మా ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు జవహర్ ఆలీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని దీనికి రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపం కాకుండా ఉపసంహరించేలా చేయాలని చెప్పారు. ఈ సవరణ బిల్లు వల్ల ముస్లిం ఆస్తులు, ముస్లిం సమూహం పైన తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సవరణల వల్ల ఒక వక్ఫ్ బోర్డులో స్వతంత్రం తగ్గించి వాటి నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ అజమాయిషి పెరగడమే కాక ఆస్తుల పరిరక్షణకు హానికరంగా మారుతాయన్నారు. ఈ బిల్లును వక్ఫ్ బోర్డుతో పాటు ముస్లిం సంఘాలు ఇతర పౌర సమాజ సంస్థలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణల కోసం 31 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటు కమిటీ ఏర్పాటు (జెపిసి) వేసిందని వీరు బిల్లును సమగ్రంగా పరిశీలించి ముస్లిం పెద్దల అభిప్రాయాలను సేకరణ చేస్తారన్నారు. ఆ విధంగా ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంట్ కమిటీలో అత్యధికమంది పాలకపక్షాల వారు ఉండటం వల్ల ఈ బిల్లు వారికే అనుకూలంగా చెందే అవకాశం ఉందన్నారు. ఈ బిల్లు సవరణలు చేస్తే వక్ఫ్ ఆస్తులను భూకబ్జా, మాఫియాలు ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని పలు మసీద్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు ఆరోపించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాన్ని పార్లమెంటులో టీడీపీ కూటమి ప్రభుత్వం ఉపసంహరించేలా చేయాలని ఆలీ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మా సభ్యులు ఎస్ ఎజాజుద్దీన్, మహమ్మద్ ఇక్బాల్ ఇక్బాల్ ఆలీ, అల్తాప్ మహమ్మద్, మహమ్మద్ సియాజుద్దీన్, సయ్యద్ సాలార్, దీన్ తదితరులు పాల్గొన్నారు

# అంజన్నకు మొక్కులు చెల్లించిన జనసైనికులు

ప్రజాభూమి, వేలేరుపాడు



2024 ఎన్నికల్లో చిర్రి బాలరాజు గెలవాలని వేలేరుపాడు కి చెందిన జనసేన మండల అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, సోషల్ మీడియా ఇంచార్జి కొవ్వాల క్రాంతికుమార్ తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న (అంజనేయ స్వామి )మొక్కుకోవడం జరిగింది. ఆ మొక్కులను శివరాత్రి నాడు ఇరువురు తలనిలాలుకొండగట్టులో స్వామి వారికి సమర్పించారు.ఈ సందర్బంగా మేచినేని సంజయ్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధినేత కొనిదల పవన్ కళ్యాణ్ కి ఇష్ట దైవం కొండగట్టు అంజన్న అని, ఏ కార్యక్రమం తలపెట్టిన ఇక్కడ నుండే మొదలు పెట్టి విజయాలు పొందడం జరుగుతుంది. ఈ మొక్కులు తీర్చుకోవడం చాలా ఆనందం గా ఉన్నది అన్నారు. అదేవిధంగా అయోధ్యలో ఉన్న రాములవారిని దర్శించుకోవడం జరిగింది, మరియు 144 సంవత్సరాలకోక్కసారి వచ్చే కుంభమేలా ప్రయాగరాజ్ లో ఉన్న త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించడం, వారణాసి లో ఉన్న ఆలయాలను కుడా దర్శించుకోవడం జరిగింది అని అన్నారు. భవిష్యతుల్లో జనసేన పార్టీ ఇంకా ఎదగాలని, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో పోలవరం నియోజక వర్గం అభివృద్ధి లో ముందుకు సాగాలని అన్నారు. ఈ పర్యటనలో వేలేరుపాడు బీజేపీ నాయకులు ములకలపల్లి నరసింహారావు, జనసేన కార్యదర్శి కమ్మచిచ్చు కిరణ్, హుస్సేన్ లు ఉన్నారు.

# ఓం నమశ్శివాయ నామంతో మారు మోగిన శివాలయాలు

ప్రజా భూమి, కామవరపుకోట





ఓం నమశ్శివాయ తో శివాలయాలు మా మ్రోగాయి మహాశివరాత్రి ని పరిష్కరించుకొని కామవరపుకోట మండలంలోని శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయ పూజారి మేడూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహింప చేశారు. తాడిచర్ల పంచాయతీలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో రాత్రి 11 గంటల నుండి స్వామివార్లకు అమ్మవార్లకు ఈరోజు ఉదయం వరకు వ్రతాలు నిర్వహింప చేశారు. తడికలపూడి పంచాయతీలో వేంచేసిన గంగేశ్వరాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో రాత్రి నుండి ఈరోజు మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆయా ప్రాంతాల్లోని దేవాలయాలలో శివ నామంతో శివాలయాలు మారు మ్రోగాయి.

# స్వామీ వారిని దర్శించుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





ప్రజా భూమి, జీలుగుమిల్లి

పోలవరం మండలం పట్టిసం లో వెంచేసిన శ్రీశ్రీశ్రీ భద్రకాళి వీరేశ్వరా స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినం సందర్భగా స్వామీ వారిని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు కుటుంబ సభ్యులు. ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కారటం సాయి , కార్యదర్శి గడ్డమనుగు రవి ,మండలాల జనసేన ప్రెసిడెంట్స్ గునిపర్తి చిన్ని , పసుపులేటి రాము , తోట రవి కుమార్ , ఎన్డీఏ కూటమి పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# గిరిజన సంప్రదాయ కళాకారులను ప్రోత్సహించాలి.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గిరిజన సంప్రదాయ కళలను కళాకారులను ప్రోత్సహించాలని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని కామయ్యకుంటలో గిరిజన సంప్రదాయ కొమ్ము రేల నృత్య కళాకారులను ప్రోత్సహిస్తూ నృత్య బృందం నాయకురాలు కొమరం కన్నమ్మకు చిర్రి చారిటబుల్ ట్రస్ట్ నుండి 50 వేల రూపాయల నగదు అందించారు. ఈ ప్రోత్సాహక నగదును ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తనయుడు హర్షవర్ధన్ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కనుమరుగవుతున్న గిరిజన సంప్రదాయ కళలను తరువాత తరాలకు వారసత్వ సంపదగా అందించాలని కోరారు. అందుకు కావలసిన అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి ఏలూరు జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ , పంచాయతీ సర్పంచ్ , ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రి మహోత్సవం: భక్తులతో పోటెత్తిన శివాలయాలు

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



మండలంలోని వడ్డీ గూడెం గ్రామం వద్ద శబరీ గోదావరి సంగమ తీరంలో వెలసీయున్న శ్రీ సతీ పార్వతి రుద్రకోటేశ్వర స్వామి ఆలయం వద్ద, అలాగే రేఖపల్లి గ్రామం వద్ద కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో వేలసియున్న శివాలయంలో శివరాత్రి మహోత్సవం



సందర్భంగా ఆలయాలు బుధవారం భక్తులతో పోటెత్తాయి. ఈ శివరాత్రి మహోత్సవం సందర్భంగా భక్తులు శబరి గోదావరి సంగమంలో తెల్లవారు జామున పవిత్ర స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి, మారేడుదలాలు, పులు పళ్లు, పంచామృతాలు తో ఆ పరమేశ్వరుని కి అభిషేకాలు, నిర్వహించుకుని శివరాత్రి పర్వదినాన్ని వైభవంగా జరుపుకున్నారు. వడ్డీ గూడెం, రేఖపల్లి శివాలయాలు వద్ద ఆలయ ప్రధానార్చకులు ఈసందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ వారు వేడుక సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, ఆలయాలకు వెల్లలు వేసి, చలువ పందిళ్ళు వేసి, విద్యుత్ దీపాలతో ఆలయాలను సుందరంగా అలంకరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# శివనామస్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు :పోటెత్తిన భక్తజనులు

## భక్తుల చేయూతతో అన్నదాన కార్యక్రమాలు

ప్రజాభూమి, వేలేరుపాడు





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వేలేరుపాడు మండలంలోని పవిత్ర గోదావరి నది తీరాన గల దైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఈ విధంగా బుధవారం తెల్లవారుజామున మొదలు గోదావరి నది లో భక్తజనులు వేలాదిగా వచ్చి పుణ్యస్నానాలు ఆచరించి నదీ తీరాన గల రుద్రంకోటలోని రుద్ర కోటేశ్వరాలయం, శివకాశి పురంలోని భవాని మల్లేశ్వ రాలయం, కటుకూరులోని ఉమా రామలింగేశ్వర ఆలయం, పేరంటాలపల్లి లోని పవిత్ర శివాలయాల్లో భక్తజనులు పోటెత్తారు. ఈ విధంగా ప్రతి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తజనులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని పునీతులయ్యారు. అనంతరం తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీలు భక్తజనులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని భక్తులే కాక తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట దమ్మపేట మండలాల నుంచి సైతం భక్తజనులు విరివిగా పాల్గొన్నారు. వచ్చిన భక్తు లందరికీ దాతలు అన్నసంతర్పణ ఏర్పాటు చేయడంతో భక్త జనులు భోజనాలు ఆచరించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన భక్తులకు ఆరోగ్య శాఖ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిం చటం జరిగింది. ముఖ్యంగా ఎస్సై రామారావు నేతృ త్వంలో పోలీసులు ఎక్కడ ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించారు. కట్కూరు రామలింగేశ్వర ఆలయానికి భారీ ఎత్తున హాజరైన భక్తజనులందరికి మెడికల్ షాప్ యజమాని ములిసెట్టి రాము, వీఆర్వో చీమల వెంకటేశ్వర్లు మజ్జిగ, నిమ్మరసం వంటివి పంపిణీ చేశారు. శివకాశి పురం భవాని మల్లేశ్వర ఆలయంలో మామిడి హరిబాబు మధు లు తమ సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించారు ఇదే విధంగా రుద్రంకోట రుద్ర కోటేశ్వర ఆలయంలో పలివెల రాజారావు, గుద్దేటి భాస్కర్లు ఫలహారాలను పంపిణీ చేయడం జరిగింది.

**శివపార్వతుల కళ్యాణానికి సంసిద్ధులైన భక్తజనులు.**

రాత్రి జరగనున్న శివపార్వతుల కళ్యాణానికి భక్తజనులు సంసిద్ధులై ఉన్నారు .వీరంతా తెల్లవారులు ఆలయాలలో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడంతో పాటు జాగారం చేయుటకు పూనుకున్నారు.

# శివనామస్మరణతో పులకించిన భక్తులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి, శివనామస్మరణతో భక్తులు పులకించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కుమ్మరి గట్టు శ్రీ ఉమా సహిత ఉమామహేశ్వర స్వామి ఆలయంలో గ్రామ పురోహితుడు అనిపెద్ది సందీప్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుండి నుండి భక్తులు స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారి లోక కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఆలయానికి



వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. బుట్టాయగూడెంలో శ్రీ త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ కామేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్డి గణపవరం లోని శ్రీ కనకదుర్గ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# ఏలేశ్వరం శివాలయానికి వచ్చే భక్తుల తాకిడి అంతంతమాత్రంగానే

**అధికారుల నిర్లక్ష్యాన్ని అద్దం పడుతున్న**


**మహాశివరాత్రి పర్వదినం...**

**కొద్ది సౌకర్యాలతోనే శివ భక్తులతో పులకించిన**

**ఏలేరు నది.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ప్రతి ఏడాది భక్తులతో కిటకిటలాడే ఏలేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా రామలింగేశ్వర స్వామి శివాలయంలో భక్తుల తాగి అంతంతమాత్రంగానే ఉంది. బుధవారం ఏలా నది ఒడ్డున వేంచేసియున్న శ్రీ స్వామివారి భక్తజన కోటి అధికారుల అలక్ష్యానికి నిర్లక్ష్యానికి నిలువుటద్దముగా నిలిచి భక్తుల పోటీ అంతంతగా మాత్రమే ఉంది. స్థానిక నగర పంచా యతీ అధికారులు స్థాన ఘట్టాల ఏర్పాట్లు గాని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలు ఈ ఏడాది అంతంతమాత్రంగానే ఉంది. కొద్ది సౌక ర్యాలతో సరిపెట్టుకుని శివనామ స్మరణం చేసుకుంటూ భక్తులు ఏలేరు నదిలో స్నానాలు చేసి తూతూ మంత్రంగా తమ భక్తిని చాటుకున్నారు. నగర పంచాయతీ అధికారులు స్నాన ఘట్టాలకు గాని తీర్థప్రసాదాలు తదితర సౌకర్యాలలో నిర్లక్ష్యం వహించడంతో ఈ సంవత్సరం భక్తులు తాకిడి ఈ శివాలయానికి చాలా తక్కువ అని పరిశీలకులు విమర్శిస్తున్నారు.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆశేష భక్త సందోహం పుణ్యస్నానమా చరించడంతో పవిత్ర ఏలేరు నది పులకించి పోయిందా అన్నట్టు కనిపించేది. ఈ శివాలయం ఏలేశ్వరం నగరాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న ఏలేరు నది ఒడ్డున ఈ దేవస్థానం ఉండడంతో శివరాత్రి పుణ్య స్నానం ఆచరించడానికి పలు మండలాలకు చెందిన అనేక గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి తెల్లవారుజాము మూడు గంటల నుండి స్నానాలు చేసి శివనామస్మరణ చేస్తూ స్వామివారి దర్శనం చేసుకునేవారు.కానీ స్నాన ఘట్టాల వద్ద ఏర్పాట్ల విషయంలో అలసత్వం వహించడంతో కొంచెం నిరాశాజనకంగా ఉన్నప్పటికీ ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా శివరాత్రి పర్వదిన పుణ్యస్నాల ప్రక్రియ ముగియడం శుభపరిణామం గా ఉంది. భక్తులు ఎవరికీ ఏ ఇబ్బంది కలవకుండా పోలీసు వారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు దారి పొడవునా పలువురు దాతలు భక్తులకు మజ్జిగ మంచినీరు పులిహోర ఉప్మా వంటి ఆహార పదా ర్థాలను విరివిగా అందించారు. అలాగే ఏలేశ్వరంలోని పలు దుకాణ వేత్తలు పలువురు ఆధ్యాత్మికవేత్తలు శివ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భోజనాలు టిఫిన్లు మజ్జిగ వాటర్ ప్యాకెట్లను వితరణంగా అందజేశారు. అప్పన పాలెం ఏలేశ్వరం వారధిగా ఉన్న బ్రిడ్జి పడిపోవడంతో భక్తులు చాలా వరకు ఇబ్బందులు గురి అయ్యారు. ఏలేశ్వరం నగర్ పంచాయతీ తీసుకున్న శ్రద్ధసక్తులు కొరవడంతో ఈ దేవాలయానికి ఈ సంవత్సరం భక్తుల తాకిడి బాగా తగ్గిపోయిందని విమర్శలు వచ్చాయి. ఏది ఏమైనా ఎప్పటికీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి మహోత్సవం సజావుగా జరిగింది.





# పాత గేయ క్షేత్రంలో మహాశివరాత్రి మొదటిరోజు మూడు లక్షలు భక్తులు పుణ్య స్థానాలు ఆశ్రయించిన భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో దక్షిణ కాశీగా విరజల్లుతున్న పిఠాపురం పట్నం పాతగయ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత పి ఉమా ఉక్కుటేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవం మొదటి రోజు మూడు లక్షల మంది భక్తులతో పుణ్య స్థానాలు ఆచరించారు, .పాతగయ క్షేత్రంలో భక్తులు పుణ్య స్థానాల ఆశ్రయించి ఆ పార్వతీ పరమేశ్వరులు ఆశీర్వాదం కోసం క్యూలైన్లో భక్తులు ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు, కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాలను ప్రకారం భారీ గేట్లతో భారీ పోలీసు బంధవస్తుతో ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పిఠాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సతీసమేతంగా ఆ పార్వతీ పరమేశ్వరుని దర్శించుకున్న టిడిపి నాయకులు,పాత గేయ క్షేత్రంలోచంటి పిల్లలకి పాలు పెద్దలకు వాటర్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగింది . ఆ పరమశివుని దర్శించుకోవడం కోసం కోటి దండాలతో హరహర మహాదేవ శంభో శంకర మహాదేవ రక్షించు రక్షించు తండ్రి మహాప్రభువు అంటూ శివ నామంతో మారు మోగిన పాతగయ క్షేత్రం, పైత్తిన భక్తులు స్వతంత్ర సంస్థలు ఆధ్వర్యంలో ప్రసాదాలను భోజనాలకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా భక్తులు కలిగించడం జరిగింది. ఈవో కట్నం జగన్మోహన్ శ్రీనివాస్ . కొత్తపల్లి ఈవో,మరియు ఆలయ సిబ్బంది పోలీస్ డిపార్ట్మెంట్ సిఐలు ఎస్ఐలు పిఠాపురం వాలంటరీస్ తదితరులు పాల్గొన్నారు.

# జేజీఆర్ హాస్పిటల్ నందు శివరాత్రి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం మరియు ఉచిత మెడికల్ క్యాంపు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం మహా పుణ్యక్షేత్రం శ్రీ ఉమాకుక్కుటేశ్వర మహాశివరాత్రి శుభ సందర్భంగా 26 సంవత్సరాలుగా ప్రతి ఏడాది చేస్తున్న జోగా వెంకటరమణ జేజీఆర్ హాస్పటల్ దగ్గర పిఠాపురం పట్టణం మహా పుణ్యక్షేత్రం శ్రీ ఉమాకుక్కుటేశ్వర మహాశివరాత్రి శుభ సందర్భంగా 26 సంవత్సరాలుగా ప్రతి ఏడాది చేస్తున్న జోగా వెంకటరమణ జేజీఆర్ హాస్పటల్ దగ్గర మహా అన్నదాన కార్యక్రమం మరియు ఉచిత బి.పీ,షుగరు చెకప్ ను పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగా వెంకటరమణ పరులకు ఎంతో సాయం చేస్తున్నారు అని ఈయనను ఆదర్శంగా



తీసుకోవాలని అన్నారు.అనంతరం జోగా వెంకటరమణ మాట్లాడుతూ మా తండ్రి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని నేను కొనసాగిస్తున్నారని ఇది ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగుతుందని



తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురవరపు సురేష్, ఎం.రంగబాబు, చెల్లుబోయిన సతీష్,పిల్లా శివశంకర్,వీరబాబు, జనసైనికులు వీర మహిళలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ

## తామరాడ మహా అన్నదానంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామం లో దాసాంజనేయ స్వామి గుడి వద్ద మహాశివరాత్రిని పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి భక్తులకు స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యన్న, ఎంపీటీసీ గోకేడ రాజా, కాయల మణికంఠ, సత్యం శెట్టి గణేష్, సుంకర రాజు,గంధం సొలొమాన్ రాజ్,వర్రే దత్త, ఎలుగుబండి శ్రీను,కాయల చిన్నరావు, నల్లాల నాని, సంకబత్తుల రాంబాబు,నూకలమంతి శ్రీను, ఆరిస శివ,గోకేడ రమణ,కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు

## రాజపూడి లో శివాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి తోట నరసింహం



ప్రజా భూమి జగ్గంపేట

మహాశివరాత్రి సందర్భంగా రాజపూడి శివాలయాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ జ్యోతుల చంటిబాబు గారు శివాలయం కమిటీ చైర్మన్ ముచ్చు సూరిబాబు వైస్ చైర్మన్ గద్దం శ్రీను పంతులు బద్రి నారాయణ గారు వైఎస్ఆర్సిపి నాయకులు దోమల గంగాధర్ గారు ఇళ్ల అప్పారావు బాబు గారు కంచి లక్ష్మణ్ దొరగారు రాజపూడి నాయకులు కరణం పెద్ద బాబు ముమ్మన సోమరాజు కారణం సత్తిబాబు మక్కా సత్తిబాబు బాబురావు చెందక బాబురావు కోన ముత్యాలరావు ఉయ్యూరు నాని నంగన నాని దేవర రాజు తాండ్రంగి వాసు వెన్ను నాగేశ్వరరావు నకిరేడ్డి పెద్దకాపు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఏవీ నగరంలో మహాశివరాత్రి వేడుకలు

### వైభవంగా శివపార్వతుల కళ్యాణం



ప్రజా భూమి తుని

ఆద్యాత్మిక నగరం ఏవీ నగరం శివ నామస్మరణతో మారు మోగుతున్నది. ఇక్కడ కొలువు తీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవ స్థానంలో మహాశివరాత్రి పర్వ దినం సందర్భంగా మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సతీమణి విజయలక్ష్మి పర్యవేక్షణలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.శ్రావణ నక్షిత్రం సందర్భకళ్యాణ వెఃకటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణం నేత్ర పర్వం గా జరిగింది.మహాశివరాత్రి సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శివపార్వతుల కళ్యాణం శోభాయమానం చేసింది.

## యనమలతో సానా,పేరాబత్తుల భేటీ



ప్రజా భూమి తుని

తెలుగు దేశం అగ్రనేత పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్సీ కూటమి అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖర్ తో కలిసి తేటగుంటకు వచ్చిన సానా సతీష్ యనమలతో భేటీ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ తదితర అంశాలపై నేతలు చర్చించినట్టు సమాచారం

## 12వ పిఆర్ సీ కమీషన్ తక్షణమే నియమించాలి

### 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలి: ఎపిఎన్జీజీఓ నేతలు




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, 12వ పిఆర్ సీ కమీషన్ ను తక్షణమే నియమించాలని ఎపిఎన్జీజీఓ సంఘ జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి పేపకాయల రామకృష్ణ, కోశాధికారి వై పద్మ మీనాక్షి డిమాండ్ చేశారు. మంగళవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 12వ పిఆర్ సీ కమీషన్ నివేదిక వచ్చే లోపు 30 శాతం ఐఆర్ ను ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేలాది కోట్ల పిఎఫ్, ఎపిజిఎల్ ఐ, లోన్స్ క్లెయిమ్ లు, సరెండర్ లీవ్ ఎన్ కేష్ మెంట్ మంజూరు చేయాలని కోరారు. 11వ పిఆర్ సీ డిఎ బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ ఉద్యోగులకు 11 నెలల మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కార్యాచరణ తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎపి ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.

## భోగిగణపతిపీఠంలో శివశతసహస్రనామార్చనలందుకున్న శ్రీకాళహస్తీశ్వర పటిక శివ లింగం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

మహాశివరాత్రి సందర్భంగా కాకినాడ సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని స్వయంభూ భోగి గణపతి పీఠంలో శ్రీకాళహస్తీశ్వర పటిక (పంచదార) శివలింగాన్ని రూపొందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లయకారకమైన శివతత్వం లోకకల్యాణ ప్రదాయకమని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని అనుగ్రహం భక్తకన్నప్ప వంటి పామరులకు మోక్షం కల్పించిన దివ్యక్షేత్రమని అందుచేతనే శ్రీకాళహస్తీశ్వరపటిక శివలింగాన్ని మహా శివరాత్రి సందర్భంగా ఆరాధన చేయడం జరిగిందని పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. శివ భక్తులతో శుక్రవారం ఉదయం 6గంటల వరకు జాగారంతో శివతత్వ శత సహస్రనామ పారాయణ కొనసాగించారు. గోక్షీరంతో స్ఫటిక శివలింగాన్ని అభిషేకించి తీర్థ వితరణ చేసారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఇర్రిపాకలో శివకేశవుల ఆలయానికి వేలాదిగా పోటెత్తిన భక్తజనం

**శివ కేశవులను, జ్యోతిర్లింగాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**





ప్రజాభూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా వేలాదిగా భక్తజనం బుధవారం తెల్లవారుజాము నుండి విచ్చేసి ఏలేరు నదిలో పుణ్య స్థానాలు ఆచరించి భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామిని, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పుష్పాభిషేకాలు, పాలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించి స్వామివార్లను దర్శించుకుని, ఏలేరు నది వద్ద వాయు ప్రతిష్ట చేసిన కోటిలింగేశ్వరుడిని ప్రసన్న వెంకటేశ్వర స్వామిని, జ్యోతిర్లింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఇర్రిపాక శివకేశవల ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లా డుతూ శివ కేశవులు కొలువైన ఈ ప్రాంతంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య అష్టైశ్వర్యా లతో, పసిడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ఆ హరిహరులు ఆశీస్సులతో అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నట్లు తెలిపారు.



## మహాశివరాత్రి సందర్భంగా బావారం లో అంగరంగ వైభవంగా పూజలు

ప్రజా భూమి జగ్గంపేట

మహాశివరాత్రి సందర్బంగా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం భావారం గ్రామం%ట% దగ్గర ఏలేరు ప్రాజెక్ట్ లోపల శివలింగం ప్రతిష్టించి 12 వ వార్షికోత్సవ మహాశివరాత్రి వేడుకలలో భాగంగా భావారం ఉత్సవ కమిటీ అన్నదాన సంతర్పణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఉదయం నుండి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారుగా 10000 మంది ఇక్కడికి వచ్చి పుణ్య స్నానాలు ఆచరించి మహాశివుడ్ని దర్శించి తీర్ధ ప్రసాదాలును స్వీకరించడం జరిగింది.ఈ మహా శివరాత్రి వేడుకలుకు ముఖ్య అతిధిగా హాజరైన జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ తుమ్మలపల్లి రమేష్ గారు ఆ మహాశివుడ్ని



దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్బంగా ఇక్కడికి వచ్చినాటివంటి ప్రజలతో మాట్లాడుతు ఈ ప్రాంతం పర్యాటకానికి అనువైన స్తలంగా భావించి మన పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టి కి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పడాల చిట్టిబాబు, కంచి సురేష్ మరియు గంధం శ్రీనివాస్,కోరిమిల్లి నాగేశ్వరావు, కోరిమిల్లి మహేష్,మాధవు వీరబాబు, సూరపురెడ్డి నరేష్,పాలెం బాబీ, బచ్చల రాజు,మరియు భావారం ఉత్సవ కమిటి పదిలం జగన్నాధం, పడాల సురేష్, పడాల వెంకటేష్, సిద్ధ గంగాధర్, మేడిశెట్టి నాగబాబు, అల్లాడ నాగబాబు, తటవర్తి కృష్ణ,ఆమూర్తి కొండబాబు, కంచి ప్రసాద్, రంగబాబు, ఇనుముల సత్యానందం, రాజశేఖర్, సైపురెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

## వైసీపీని వీడుతున్న కౌన్సిలర్లు

### మరో కౌన్సిలర్ టీడీపీలో చేరిక17కు చేరిన టీడీపీ బలం

ప్రజా భూమి తుని

తుని మున్సిపాల్టీపై తెలుగు దేశం పార్టీ పూర్తి పట్టు బిగించింది.చైర్మెన్, వైస్ చైర్మన్ పదవులు ఖాళీగా ఉన్న నేపధ్యంలో టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి.ఇవాళ 1వ, వార్డు మహిళా కౌన్సిలర్ వారాది జ్యోతి తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సమక్షంలో టీడీపీలో చేరారు.దీంతో కౌన్సిల్ లో టీడీపీ బలం 17కు పెరిగింది.ఇంకా మరికొందరు టీడీపీ టచ్ లోకి వచ్చినట్టు సమాచారం.నేడో మాపో మరికొన్ని చేరికలు ఉంటాయని టీడీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.మ్యాజిక్ ఫిగర్ దాటి పూర్తి స్థాయి



బలం రావడంతో తుని మున్సిపాల్టీపై తెలుగు దేశం జెండా ఎగరడం ఖాయం.ఇవాళ మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ, సీనియర్ నేతలు మోతుకూరి వెంకటేష్,మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ దంతులూరి శ్రీనివాసరాజు,యనమల లచ్చబాబు తదితరులతో కలిసి వచ్చిన వారాధి జ్యోతిని యనమల రామకృష్ణుడు పార్టీలోకి ఆహ్వానించారు.

## శివరాత్రి రోజున భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలి:జిల్లా ఎస్పీ

ప్రజాభూమి సామర్లకోట

మహాశివరాత్రి సందర్భంగా, సామర్లకోట లోని శ్రీ కుమార రామా భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు బందోబస్త్ ఏర్పాట్లను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పరిశీలించి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భక్తుల స్నానం ఆచరించే పుష్కరిణి, క్యూ లైన్లు, దేవాలయం పరిసరాలు, అంతరాలయము, ట్రాఫిక్, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని బందోబస్త్ అధికారులకు తగు సూచనలు చేశారు.ప్రత్యేకంగా అన్ని శాఖలతో కలిపి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ను, ఆ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన సీసీటీవీ ద్వారా బందోబస్త్ పర్యవేక్షణను పరిశీలించారు.2 డ్రోన్ల ద్వారా బందోబస్తును






పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు.కాకినాడ జిల్లా ఎస్.పీ, కాకినాడ అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాస రావు, పెద్దాపురం ఎస్డీపివో శ్రీహరిరాజు, సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ ఉన్నారు.

## మహాశివరాత్రి వేడుకలులో విభిన్న శివలింగాలు

### అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలోభక్తులను ఆకట్టుకున్నాయి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక రామారావు పేట లోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలోని శివలింగానికి పాలు, పండ్లు రసాలు, సుగంధ ద్రవ్యాలతో చేసిన అభిషేకాలను భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, కమిటీ సభ్యులు మాట్లాడుతూ హర హర శంభో శంభో శంకర అంటూ శివనామ స్తోత్రాలతో



మారుమోగుతున్న గుండం శివాలయం మహా శివరాత్రిని పురస్కరించుకుని బోలా శంకరుడు శివుడిని భక్తులు బ్రహ్మ ముహూర్తమున మేల్కొని తల స్నానం ఆచరించి భక్తి శ్రద్ధలతో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి శివాలయం చేరుకొని అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి తన్మయత్వం చెందారు.మహా దేవుడు లింగం రూపంలో ఉన్న మహనీయుడుకి మహా శివ రాత్రి అంటే ప్రీతికరమైనది శివ రాత్రి ఉపవాసం దీక్షలు చేస్తే శంకరుడు అన్ని పాపాలను హరించి పుణ్యలోకాలను ప్రప్తిస్తాడని అందుకే ప్రతి ఒక్కరు శివరాత్రి ఉపవాసం దీక్ష చేస్తుంటారని వేలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లావణ్య హరి ప్రసాద్, కే దేవి శ్రీనివాసు, భాస్కరు, సతీష్, కొండపల్లి భరత్, కొండపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఉభయగోదావరి జిల్లాలలో నేడే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో నేడు జరిగే జరిగే ఎన్నికల కోసం కాకినాడ జిల్లాలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ జాబితాను బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో విడుదల చేశారు. కాకినాడ జిల్లాలో ఈ ఎన్నికల నిమిత్తం మొత్తం 98 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఓటర్ల



సౌకర్యార్థం పోలింగ్ స్టేషన్ నెంబర్ తో పాటు పోలింగ్ స్టేషన్ ఉన్న ప్రాంతాన్ని కూడా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లో ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వాటిని గుర్తించి గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అట్టి ప్రకటనలో కోరారు.

## మహాశివరాత్రి పురస్కరించుకొని ఏలేశ్వరం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో

### భక్తుల సౌకర్యార్థం రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు.....

### హెల్త్ సూపర్వైజర్ ఎస్. విజయలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేరు నది వడ్డీ పై వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏలేశ్వరం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో రెండు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఒకటి శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద,రెండవది పల్లపు వీధి రామాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాలను అర్బన్ హెల్త్ సూపర్వైజర్ ఎస్ విజయలక్ష్మి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు అవసరమైన మేరకు వైద్య సేవలు అందించేందుకు రెండు వైద్య బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఇందులో ప్రాథమిక శిబిచ్చే అందించడం అవసరమైన





వారిని ఆసుపత్రికి తరలించడం జరుగుతుందన్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చే వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు ఏర్పాటు కాకుండా ఉండేందుకే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ వైద్య శిబిరాల్లో ఏఎన్ఎంలు కె రాజ్య లక్ష్మి, కె వర లక్ష్మి, రాజేశ్వరి,రమాదేవి,లక్ష్మి దేవి,లోవాలక్ష్మి, చిన్నామ్ములు, నూకరత్నం ఆశాలు గంగాభవాని,కె వర లక్ష్మి తదితర వైద్య సిబ్బంది భక్తులకు వైద్య సౌకర్యాలు అందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు కాజులూరులో నాలుగు పోలింగ్ బూత్లు. 2351 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు.




ప్రజాభూమి,కాజులూరు.

నేడు జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు మండల కేంద్రమైన కాజులూరులో నాలుగు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసినట్లు కాజులూరు తాసిల్దార్ జి.ఆర్. ఠాగూర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానికు విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో 2351 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, వారికి మండలంలో 173 ,174 ,175 ,176 మొత్తం నాలుగు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 173 లో 619 మంది 174లో 576 మంది విద్యార్థులు 175లో 585 మంది 176 లో 571మంది ఓటర్లు మొత్తం వెరిసి 2351 మంది ఆయా పోలింగ్ బూతుల్లో తమ తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తాహసిల్దార్ ఠాగూర్ తెలిపారు. అలాగే ఆయా బూతుల్లో 24 మంది సిబ్బందిలో పిఓ,ఓపిఓ ,మైక్రో అబ్జర్వర్సు,తదితరులుఉంటారని తెలిపారు. అదేవిధంగా గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ పురస్కరించుకుని బందోబస్తు నిర్వహిస్తారని, పోలింగ్ జరిగా ప్రదేశాల్లో189/2 ప్రకారం ఆయాచోట్ల నిబంధనలు పాటించాల్సి ఉంటుందని ఠాగూర్ ఈసందర్భంగా పేర్కొన్నారు.

## మితాహారంతో దీర్ఘాయుష ఇస్తుంది: ఫార్మసిస్ట్ శ్రీవాణి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మనం తీసుకునే ఆహారం పైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉన్నందున మితాహారం తీసుకోవాలని ఫార్మసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనం లో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఎత్తుకు తగ్గ బరువు ఉండాలని అన్నారు. నెయ్యి, వెన్న, వనస్పతి, నూనె, చక్కెర, ఉప్పును పరిమితంగా వినియోగించాలని అన్నారు . వేపుళ్ళు , చిరుతిల్లు తగదన్నారు. పర్వదినాలలో ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచన మేరకు ఉపాసం చేయాలని అన్నారు. ఒక్కొక్కసారి షుగర్ లెవెల్స్ తగ్గి ఇబ్బంది కలిగించే అవకాశం ఉందని శ్రీవాణి తెలిపారు. అంతరం బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,డాక్టర్ దాసరి శ్రీధర్, పివి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు

### ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణబారులు తీరిన భక్తులు

### ఘనంగా శివరాత్రి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం దేవాలయం వీధి, శ్రీ ఉమా రాజరాజేశ్వరి సమేత శ్రీ భాను లింగేశ్వర స్వామి దేవాలయం లో ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి.తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు సమీపంలో గల శైవ క్షేత్రాలకు తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.తెల్లవారు జామున నుండే స్వామి వారి దర్శనం కోసం శివాలయం నందు బారులు తీరారు.వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివాలయాలు ఎక్కడికక్కడ మార్మోగాయి.భక్తులు ప్రదక్షిణలు చేస్తూ హర హర మహా దేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో మార్మోగించారు.స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. .ఈ.ఓ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. అంతేకాక మహాశివరాత్రి సందర్భంగా వాసవి క్లబ్ కే సి జి ఎఫ్ గోల్డెన్ జూబ్లీ, నేతి జర్ల వీర సుబ్రహ్మణ్యేశ్వర శ్రీ వెంకట రామలక్ష్మీదేవి, సి కాంతిలాల చౌదరి శ్రీ చంద్రకిరణ అండ్ జనరల్ స్టోర్ రాజాజీ వీధి వారు ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులను ఎక్కువగా ఆకట్టుకుందిపోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భానుగుడి వద్ద శివ భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఐడిఏ ప్రతినిధులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో మహా శివరాత్రి సంధర్భంగా భానుగుడి శివాలయం లో భక్తుల కు మజ్జిగ లస్సీ పేకెట్లు పంపిణీ చేసారు. స్థానిక కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన మహా శివరాత్రి పర్వదినం సంధర్భంగా భానుగుడి లోని శ్రీ ఉషా రాజరాజేశ్వరి అమ్మ సమేత శ్రీ భానులింగేశ్వర స్వామి ఆలయం కి విచ్చేసిన భక్తుల కు చల్లని లస్సీ మరియు మజ్జిగ పేకెట్లను అందచేసారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు అనిపరమశివునికి ఉన్న అనేక పేర్లలో ఆశు తోషుడు ఒకటనిఆస్తోషుడు అంటే స్వల్ప మాత్రానికే సంతోషించేవాడని అర్థం అని తెలిపారు.పంచాక్షరీ లోని శివ అనే రెండక్షరాలు మరీ గొప్పవి. శివ అంటే మంగళమని అర్థం. పరమ మంగళకరమైనది శివస్వరూపం. ఆ పరమ శివుని అనుగ్రహం పొందటానికి మనం జరుపుకునే ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి అని అన్నారు.బుధవారం భక్తులందరూ చల్లని లస్సీ పేకెట్లు సేవించి ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందటం మాకు చాలా సంతోషంగా ఉందని కాకినాడ ఐడిఏ అధ్యక్షుడు డా వి వి రావు అన్నారు.మాకు ఈ సేవా భాగ్యం ఆ పరమ శివుని కి చేసుకునే సేవగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఏ సభ్యులు డా నాగేంద్ర, డా చైతన్య, డా మనోజ్ ,డా కృష్ణంరాజు, శ్రీనివాస్, కిషన్ ,శ్రీకాంత్ ,డా కిరణ్,ప్రదీప్, సందీప్ ,కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హరినామస్మరణతో కిటకిటలాడిన క్షైవక్షేత్రాలు

### గొల్లపాలెంలో మంత్రి సుభాష్ ప్రత్యేక పూజలు.



ప్రజాభూమి కాజులూరు.

రామచంద్రపురం నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హరినామ స్మరణతో క్షైవక్షేత్రాలు మార్మోగాయి. దీంతో ఆయాచోట్ల వేలాదిమంది భక్తులతో శైవక్షేత్రాల్లో కిటకిటలాడాయి పరమ శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన "మహాశివరాత్రి" పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ ద్రాక్షారామం గ్రామంలోని శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయం, కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలోని శివాలయం తోపాటు, హసన్ బాద్ గ్రామంలోని శివాలయంలోనూ సర్వాంతర్యామి భోలాశంకరుడుగా పిలువబడే పరమశివుని, పార్వతులను దర్శించుకొని, ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించి, వేదపండితులచే ఆశీర్వచనాలు పొందారు. ఆ పరమశివుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలు సుఖశాంతులు, ఆనందాలు, అష్ట ఐశ్వర్యాలుతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆ పరమశివుని మంత్రి సుభాష్ ఈసంధర్భంగా ప్రార్థించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా ఆయా చోట్ల అభినందించారు.



## పట్టభద్రులంతా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: రామచంద్రపురం ఆర్డీవో అఖిల

### సర్వం సిద్ధం- పోలింగ్ స్టేషనులకు మెటీరియల్ తరలింపు.

ప్రజాభూమి, రామచంద్రాపురం .

27వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుండి 4 గంటలవరకు ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పట్టభద్రులంతా ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎన్నికలకు రామచంద్రపురం నియోజకవర్గంలో సర్వం సిద్ధం చేశారు. దీంతో ఆయా చోట్లకు పోలింగ్ సిబ్బందితో మెటీరియల్ను రామచంద్రపురం వి.ఎస్ ఎం కాలేజీ ప్రాంగణం నుండి తరలించారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో వున్న 23 పోలింగ్ కేంద్రాలకి




సంబంధిత అధికారులు పోలింగ్ మెటీరియల్ సప్లయి చేసారు. వివిఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల నందు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయగా అక్కడ నుండి 23 పోలింగ్ కేంద్రాల పోలింగ్ సిబ్బంధి పిఓ , ఒపిఒ, మైక్రో అబ్జర్వ్, సెక్టార్ ఆఫీసర్ రూట్ ఆఫీసర్లు హాజరై, సిబ్బంధి పోలింగ్ కేంద్రాలకి సంబంధించి పోలింగ్ మెటీరియల్



తీసుకుని ఆయా పోలింగ్ కేంద్రాలకి పోలింగ్ విధులకు హాజరైనట్టు సహాయ వాటర్ నమోదు అధికారి, తహసిల్దార్ పి.ముత్యంజయ రావు ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోరామచంద్రపురం, కపిలేశ్వర పురం, తాహసిల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు , డివిజన్ పరిధిలో రెవెన్యూ సిబ్బంది తదితరులు హాజరైయ్యారు.

## శివుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

- శివుడి ఆజ్ఞతోనే ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసేభాగ్యం లభించింది
- మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమి, రాజమహేంద్రవరం:

శివరాత్రి పర్వదినం సందర్భంగా శివుడి ఆశీస్సులు దేశ, రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. మహా శివరాత్రి సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం తెల్ల వారు జామునే పవిత్ర గోదావరి పుణ్య స్నానమాచరించారు. అనంతరం నగరంలోని గోదావరి గట్టున ఉన్న ఉమా మార్కండేయస్వామి ఆలయం, కోటగుమ్మం, చింతాలమ్మ ఘాట్, కోలింగాల పేట కోటిలింగేశ్వర స్వామి, సారంగధర మెట్ట, జాంపేట తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో ఆ పరమ శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. అలాగే నగరంలో పలు ప్రాంతాల్లో జరిగిన సేవా కార్యక్రమాలకు హాజరయ్యారు. శివరాత్రి మహెూత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు ఆయన హాజరై భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి స్నానాల రేవుల్లో ముందుగా చేసిన ఏర్పాట్ల పట్ల పలువురు భక్తులు తన వద్దకు వచ్చి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది శివరాత్రికి స్నానాలరేవుల్లో సదుపాయాలు బాగా చేశారని చెబుతున్నారని పేర్కొన్నారు. ఎందుకంటే కూటమి ప్రభుత్వం భక్తుల మనోభావాలను గౌరవించి అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. అయితే అంచనాలకు మించి పుణ్య స్నానాలకు భక్తులు పోటెత్తారని అన్నారు. ప్రయోగరాజ్ కుంభమేళాకు 40 కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తే సుమారు 60 కోట్లమంది వచ్చారని, రానున్న గోదావరి పుష్కరాలకు 10 కోట్లమంది యాత్రికులు



వస్తారని భావిస్తున్నామని కాని 15 కోట్ల మంది వచ్చే అవకాశం ఉందన్నారు. కుంభమేళా అనుభవంతో రానున్న గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.ఇక శివరాత్రి పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ప్రభుత్వ పరంగా భక్తులకు ఏర్పాట్లు చేసినప్పటికీ రాజమండ్రి ప్రజలు దానగుణం కలిగిన వారని భక్తులకు పులిహెూర, మజ్జిగ అల్పాహారం ఇలా వివిధ రకాలుగా ప్రసాద వితరణ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని సంతోషం వ్యక్తంచేశారు. గత పుష్కరాలకు కూడా ఇలాగే స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు యాత్రికులకు సేవలు అందించారని కొనియాడారు. ప్రభుత్వం తరుపున ఏర్పాట్లు చేసినప్పటికీ స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రజలు రాజమండ్రిలో సేవా కార్యక్రమాలు ఎప్పుడూ చేస్తూనే ఉంటారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు

## లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

మహాశివరాత్రి సందర్భంగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు సారధ్యంలో స్థానిక శివాలయాల్లో అభిషేకాలు చేసారు.అనంతరం అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 1006వ రోజు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, పత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, ఫౌండేషన్ సభ్యులుఉభయ గోదావరి జిల్లాల ఫౌండేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన రెడ్డి శివరామకృష్ణకి అభినందనలు తెలిపారు.అన్నప్రసాద వితరణకు సహకరించిన రెడ్డి శివరామకృష్ణకి అభినందనలు




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ మండపాక నాగబాబు అన్నపూర్ణ సలీం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కనుపూరు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న కంబాల శ్రీనివాసరావు

### అన్న సమారాధన కార్యక్రమానికి 1,00,000 (లక్ష రూపాయలు) విరాళం

ప్రజా భూమి గోకవరం

మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలోని భ్రమరాంబిక సమేత స్వయంభు పంచముఖ జ్యోతిస్వరూప మల్లికార్జున స్వామి వారిని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం దర్శించుకున్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూలమాలతో స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి 1,00,000,(లక్ష రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే అన్న సమారాధన వద్ద పలు పాటలతో భక్తులను రంజింపచేస్తున్న ఏడుగురు కళాకారులకు ఒక్కొక్కరికి 2,000 చొప్పున 14,000 వేలు రూపాయలు అందజేశారు. గతంలో కనుపూరు శివాలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 50,000 వేలు రూపాయల విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడటం కోసం దాదాపుగా వంద గ్రామాలలోని 150 దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయల విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆడపడుచుల కోసం బంగారం వరలక్ష్మి కానుక, చీరలు పంపిణీ వంటి పలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయాల్లో నిత్యం ధూప, నైవేద్యాలు జరగాలనే సంకల్పంతో పలు ఆలయాలకు ఉచితంగా పూజ సామాగ్రిని



అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు, ఏఆధారం లేని పేదలకు ప్రతి నెల ఉచితంగా బియ్యం పంపిణీ, అలాగే ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ వంటి 14 ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మన ధర్మాన్ని రక్షించుకోవడం కోసం అందరూ కలిసి కట్టుగా నిలబడాలన్నారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ గోకవరం మండలం అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దళిత నాయకుడు వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పాశల గణేష్, ప్రగడ ప్రభ, కడప సతీష్, కేబుల్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# నేను ఆడిగే ప్రశ్నలకు వైసీపీ నాయకులకు సమాధానం చెప్పే దమ్ముందా

## పులివెందుల టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



జగన్ కి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి అది అంగట్లో దొరికే వస్తువు కాదు తెచ్చి ఇవ్వడానికి అని పులి వెందుల టిడిపి మాజీ పట్టణఅధ్యక్షుడు మద్దూరి వెంకట్రామి రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లక్షల రూపాయలు లాంచనంగా ఇచ్చిఒక అబ్బాయికి అమ్మాయికి వివాహం జరిగిన తర్వాత మొదటి కలయికలో అబ్బాయి ఆన్ ఫిట్ అని అమ్మాయి బయటకు వచ్చి వారి తల్లిదండ్రులకు చెప్పితే మద్యే మార్గంగా ఆ వివాహబంధం తెగిపోతుంది. అబ్బాయి తల్లి దండ్రులు వివాహాన్ని మేము ఘనంగా జరిపించి నాం అంటే ప్రయోజనం ఉండదు నేను ఘనంగా వివాహం జరిపించాం నాకు ఆ అమ్మాయే కావాలం టే ఎలా కుదురుతుంది జగన్ ప్రతిపక్ష హోదా అలాంటిదే నువ్వు ప్రతిపక్ష హోదాకు కూడా ఆన్ ఫిట్ అని ప్రజలే తీర్పు ఇచ్చారు అని ఆయన అన్నారు. 175 స్థానాల్లో పోటీ చేశారు 40% దాకా మీకు ఓట్లు వచ్చాయని ఆయన అన్నారు.19 సీట్లు వచ్చి ఉంటే నీకు ప్రతిపక్ష హోదా వచ్చి ఉండేదని, నీకు 90 సీట్లు వచ్చి ఉంటే ముఖ్యమంత్రి అయి ఉండేవారని ఆయన అన్నారు. నీకు రాష్ట్ర ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్నారు. ఎందుకు ఇవ్వలేదో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు మీకు సీట్లు ఇవ్వలేదు గాని ఓట్లు ఇచ్చారని నాయకులు మాట్లాడేటప్పుడు చూసుకొని మాట్లా డాలన్నారు. ప్రజలే వైకాపా వద్దనుకుని ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని ఆయన అన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ఆర్సీడీఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ( ఆర్ సి డి ఎస్ ) అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి,వైయస్సార్ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత రెడ్డి , రఘునాథ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వైయస్ జగన్ ను కలిసి రెడ్ల సమస్యల గురించి వివరంగా తెలపడంతో పాటు రెడ్లపై పెడుతున్న తప్పుడు కేసుల గురించి, రెడ్లు వైఎస్ ఆర్సీపీకి చేస్తున్న సేవలు గురించి, పేదల రెడ్ల స్థితిగతుల గురించి తెలియజేశారు. త్వరలో భారత మొట్టమొదటి స్వతంత్ర సమరయోధుడు శ్రీ ఉయ్యాల నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం అలాగే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కూడా కలిశారు. ఈ సందర్భంగా ఆర్సీడిఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈసారి రెడ్లంతా ఐకమత్యంగా ఉండి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు.

# మాజీ సిఎం వైయస్ జగన్ ని కలిసిన వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పులివెందులలో పార్టీ కార్యా లయంలో పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకంతో పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్ష బాధ్యత అప్పగించినందుకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి , వైయస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక సమస్యలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి అంశాలను మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి, వైయస్ అవినాష్ రెడ్డి గారి దృష్టికి తీసుకొని వెళ్ళగా వారు స్పందిస్తూ త్వరలోనే ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రత్యక్ష ఆందోళనకు కార్యక్రమాలకు సమాయత్తం కావాలని తెలిపినట్లు వారు తెలిపారు.

# మిట్ట మల్లేశ్వరుడిని దర్శించుకుని,అభిషేక సేవలో వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పులివెందుల శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో శివయ్యకు వేకువజామునే రుద్రా స్వామి ప్రత్యేక అభిషేకం, పూజలు, పార్వతీదేవికి కుంకుమార్చన లు నిర్వహించారు.పులివెందుల పట్టణ వైసిపి ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ , పులివెందుల పట్టణ వైసీపీ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, దూదేకుల సంఘం వైసీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, అంకాలమ్మ గుడి చైర్మన్ ప్రసాదు, లతో శివునికి ప్రత్యేక అభిషేకాలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి , వారిని దుశ్శాలువాలతో, పూలహారాలతో సత్కరించారు. భక్తులకుఆలయంలో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టుచైర్మన్ సుదీకర్ రెడ్డి, ఈవో రమణాలు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం మొదటి వార్షికోత్సవం ముఖ్య అతిథిగా ఆర్డిఓ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట క్రిస్టియన్ లైన్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం మొదటి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు దళిత ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చెన్నయ్య హాజర య్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో, కోలా ప్రసాద్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కోలా ప్రసాద్ క్రిస్టియన్ లైన్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం అయిందని ఆయన అన్నారు. దళితుల హక్కుల కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసి ఉన్నారు. అంతకుముందుగా ఆర్డిఓ చెన్నయ్యను, కోలా ప్రసాదును దుశ్యాలవాలతో, పూలహారాలతో సత్కరించారు. నెల్లూరు వారు ప్రత్యేక పాటలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు ఎం అశోక్ బాబు,జిపి రాజేష్,మనోహర్, గంగయ్య ,మాణిక్యరావు, రవి, విజయ్ కుమార్, ఏసోబు, విలియం, రవి, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలలో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో ఉన్న శివాలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని జరుగుతున్న పూజా కార్యక్రమాలలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ స్వామి ఆయనకు ప్రత్యేక ఆహ్వానం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంత రం ఆలయ నిర్వాహకులు ఎంపీ అవినాష్ రెడ్డిని దుశ్శా లవాతో,పూలహారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, రాఘవరెడ్డి,కిరణ్, కనక, పూజారి నవీన్, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ రాజారెడ్డి నేత్ర వైద్యశాల ప్రారంభించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి

**జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు వచ్చిన జన సందోహం**

**ఆనందంగా ప్రతి ఒక్కరిని పలకరించిన వైయస్ జగన్**

ప్రజాభూమి, పులివెందుల





మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన నియోజకవర్గం పులివెందులలో రెండోరోజు బుధవారం పర్యటిం చారు.ఈ సందర్భంగా రూ. 10 కోట్లతో అత్యాధు నిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన వైయస్. రాజా రెడ్డి నేత్రాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి పులివెందుల ప్రజలకు అంకితం చేశారు. అనంత రం ఆయన ఆస్పత్రి అంతా తిరిగి అక్కడి ఏర్పాట్ల ను పరిశీలించారు. అక్కడే ఉన్న డాక్టర్లతో ఆయన కంటి పరీక్షలు కూడా చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల లో గత కొన్ని దశాబ్దాలుగా రాజారెడ్డి ఆస్పత్రి సేవలు అందించింది అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఆస్పత్రిలోనే పని చేసి రూపాయి వైద్యుడిగా గుర్తింపు తెచ్చుకున్నార న్నారు.అయితే ఈ ఆస్పత్రిని ఇప్పుడు అత్యాధుని క సౌకర్యాలతో తీర్చిదిద్దడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ వైద్యశాలకు వైఎస్సార్ ఫౌండేషన్ స్థలం సమకూర్చడంతో పాటు సుమారు రూ. 10 కోట్లు వెచ్చించి నూతన భవనం నిర్మించి, అత్యాధు నిక కంటి వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేశారు అన్నారు. ప్రముఖ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, వైయస్సార్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ ఆస్పత్రిని అధునికీకరించడం విశేషం అన్నారు. అధునికీక రించడం విశేషం. తక్కువ ఖర్చుతో అత్యాధునిక సౌకర్యాలతో ఇక నుంచి ఈ రాజారెడ్డి ఆస్పత్రి కంటి వైద్య సేవలు అందించనుంది అన్నారు. రోజుకు 5 వేల ఆపరేషన్లు చేయగల అత్యాధునిక పరికరాలను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఈ ఆపరేషన్లు చేయడం జరుగుతుంద న్నారు. అనంతరం అక్కడే ఉన్న సిబ్బందిని అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న సిబ్బంది జగన్మోహన్ రెడ్డితో సెల్ఫీలు దిగారు. అంతకుముందుగా ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి నుండి బయటికి రాగానే బయట ఉన్న జన సందోహాన్ని చూసి ఆయన ఆనందంగా ప్రతి ఒక్కరిని పలకరించారు. ప్రజలు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ కాబోయే ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అని నినాదాలు చేశారు. అక్కడున్న ప్రజలు ఆయన సెల్ఫీలు తీసుకోవడానికి, కలిసేం దుకు ప్రజలు ఎగబడ్డారు.

# శివయ్య ! మమ్ము కరుణించి కాపాడవయ్యా! పోటెత్తిన శివాలయాలు, రాత్రంతా జాగరణలు

## పలు శివాలయాలలో భక్తులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల





శివాలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని బుధవారం శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. నామాల గుండు, పంచలింగాల కోన,గుండాలయ్య కోన, పార్నపల్లి కోన, బానగుట్ట పట్టణంలోని కాశీ విశ్వేశ్వర ఆలయం, మొట్నూతలపల్లె గ్రామంలోని శివాలయం,మిట్ట మల్లేశ్వర దేవాలయం పలు శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారు జాము నుంచే ఆలయ అర్చకులు శివలింగాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలతో పూజలు అభిషేకాలు నిర్వహిం చారు. ఆ పరమశివుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో శివాల యాలు మార్మోగాయి. అలాగే పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం లో మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకు లు మఠం శివ,రుద్రమూర్తులు స్వామివారికి మహా రుద్రాభిషేక పూజ కార్యక్రమాలు, అమ్మవారి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో పట్టణంలోని పలు వీధులలో గ్రామోత్సవము నిర్వహించారు.బుధ వారం రాత్రి12.గంటల నుండి లింగోద్భ వపూజా కార్యక్రమాలు, భస్మాభిషేకము, మంగళ ద్రవ్యాలతో అభిషేకం, అన్నాభిషేకం, మహానైవేద్యం,మహా మంగళహారతి కార్యక్రమాలు మఠం రుద్రాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఈవో రమణ లు అన్ని ఏర్పాట్లను చేశారు. శివరాత్రి పండగ పురస్కరించుకొని పలు


## శివుడికి అభిషేకాలు నిర్వహించిన బీటెక్ రవి

మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి) మొట్నూతలపల్లె శివాలయం, పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర దేవాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర స్వామి బీటెక్ రవి చేతుల మీదుగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బీటెక్ రవికి దుశ్శాల వాతో ఘనంగా సత్కరించారు.

# పెన్నా నది ఒడ్డున ఉన్న శ్రీ శ్రీ శ్రీ త్రికోటేశ్వర స్వామి దర్శనం మహాభాగ్యం

**కళ్యాణ మహోత్సవం లో స్వామివారికి ప్రత్యేక పూజలు,, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు సమర్థి జగన్మోహన్ రావు**

ప్రజా భూమి ఒంటిమిట్ట:





మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నాడు ఒంటిమిట్ట మండల పరిధిలోని కుడమలూరు పెన్నా నది ఒడ్డున వెలసిన అతి పురాతనమైన త్రికోటే శ్వర స్వామి నీ దర్శించుకోవడం మహా భాగ్యమని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు సోమశిల బ్యాక్ వాటర్ నందు కుడుమలూరు లోని పెన్నా నది ఒడ్డున శ్రీ శ్రీ శ్రీత్రికోటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమునకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి కి దుశ్యాలువా కప్పి భారీ గజమాలతో ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన ఆ శివయ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందంతో పాటు ఐశ్వర్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భ ముగా ఒంటిమిట్ట కూటమి కుటుంబ సభ్యులు కోలా టాలు, ప్రత్యేక ఆకర్షణలు వచ్చాయి మంగళ వాయి ద్యాలు వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమములో మండల టిడిపి అధ్య క్షులు గజ్జల నరసింహారెడ్డి.మండల టిడిపి ప్రధాన కార్య దర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు. మండల టిడిపి సీనియర్ నాయకులు ఎస్ వి రమణ. రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు. కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి. రాజంపేట టిడిపి అసెంబ్లీ బీసీ సెల్ అధ్యక్షులు ఎంవి రమణ. మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు చాపల రమణ. చెన్నయ్య. పత్తి సుబ్బరాయుడు. నరసింహనాయుడు. మల్లేశ్వర యాదవ్. జై సింహ రెడ్డి. గంగిరెడ్డి. కొండారెడ్డి. రమణ. పెన్న పేరులు సర్పంచ్ లక్ష్మీ నరసయ్య. మాజీ సర్పంచ్ నరసింహులు. యు వెంకటసుబ్బయ్య. ఆర్ రమేష్. చంద్రపాల్. మధు .చిన్నారి పెంచలయ్య. సురేష్ కుమార్ రాజు. సతీష్ కుమార్ రాజు. మల్లికార్జున. మల్లేష్ యాదవ్. పిచ్చయ్య యాదవ్. రాజారెడ్డి. రోశయ్య. నాగరాజా గిరీష్ కత్తి ఐవారయ్య చంద్ర శ్రీనివాసులు వెంకటేశు నాగరాజా చంద్రమౌళి నరసింహనాయుడు కదిరే నాయుడు మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ హరినాథ్ రెడ్డి శివారెడ్డి లక్ష్మీరెడ్డి రాజా సాబ్ బాబయ్య పెంచలయ్య శివ వెంకటసుబ్బయ్య ప్రసాద్ జై కృష్ణ రాజశేఖర్ యాదవ్ మల్లికార్జున సిద్దయ్య చౌడయ్య సుబ్బరామరాజు వెంకటరమణా రాజు మండల టిడిపి ఉపాధ్యక్షులు మౌలాలి ఒంటిమిట్ట మండల రైతు అధ్యక్షులు శ్యామసుబ్బారెడ్డి యానాదయ్య శివకుమార్ రాజు సతీష్ మస్తాన్ వెంకటయ్య ఆంజనేయులు కత్తి చంద్ర ఓబులేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి సీనియర్ లీడర్ రామ సుబ్బారెడ్డి కన్నా సురేష్ బాబు రామాంజి మాజీ సర్పంచ్ శ్రీహరి రవి పులి సుబ్రహ్మణ్యం శరత్ రెడ్డి సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నగేష్ ఐవారయ్య పుల్లయ్య కుడుములూరు టిడిపి కార్యకర్తలుకూటమి కుటుంబ సభ్యులు, అభిమానులు, భక్తులు భారీ ఎత్తున ఈ వేడుకలో పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఫ్యాన్సీ దుకాణం దగ్ధం: దాదాపు 20 లక్షల ఆస్తి నష్టం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని మెయిన్ బజార్లో ఉన్న మిట్టా ఫ్యాన్సీ స్టోర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది పులివెందుల పట్టణానికి చెందిన మిట్టా చంద్రశేఖర్ మిట్టా ఫ్యాన్సీ స్టోర్ ను నడుపుతున్నాడు. అయితే బుధవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణంలో మంటలు చెలరేగాయి. దీంతో మూడంతస్తుల దుకాణంలో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు తోపాటు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. దుకాణంలో నుంచి దట్టమైన పొగలు వస్తున్నడంతో స్థానికులు గుర్తించి ఫైర్ అధికారులకు,పోలీసులకు సమాచారం అందించా రు. దీంతో ఫైర్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. మంటల తీవ్రత అధికంగా ఉండడం వలన వేంపల్లి, యు సి ఐ ఎల్ ఫైర్ అధికారులకు సమాచారం అందించగా వేంపల్లి ఫైర్ అధికారి శివరాం రెడ్డిలు మంటలు ఆర్పే ప్రయత్నాన్ని చేపట్టారు. దుకాణంలో గ్యాస్ సిలిండర్ లు ఉన్నాయని చెప్పడంతో అవి ఎక్కడ పేలుతాయో అని ప్రజలు భయభ్రాంతులకు గుర య్యారు.మధ్యాహ్నం రెండు గంటల సమయానికి మంటలను అదుపు చేశారు .అప్పటికే దుకాణం మూడంతస్తులలో ఉన్న సుమారు 20 లక్షల విలువ చేసే వస్తువులు కాలి బూడిద అయ్యాయి. అంతేకాకుండా దుకాణంలో ఉన్న నగదు, బంగారం అగ్నికి ఆహుతి అయ్యిందని దుకాణ యజమాని మిట్టా చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం బాధితుడి ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

**బాధితుడిని పరామర్శించిన మున్సిపల్ ఇంచార్జ్, చైర్మన్ లు**

పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న మిట్టా ఫ్యాన్సీ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగాయని తెలుసుకున్న మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వల్లెపు వరప్రసాద్, పులివెందుల వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని బాధితు న్ని పరామర్శించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.



ప్రజాభూమి



## ఉన్నత విద్యతోనే జీవిత లక్ష్యం అట్టహాసంగా కమల పాఠశాల విద్యార్థుల వీడ్కోలు సభ

ప్రజాభూమి మార్కాపురం

[redacted]



మార్కాపురం పట్టణంలో స్థానిక కమల కాన్సెప్ట్ స్కూల్ నందు పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కమల విద్యాసంస్థల ఎకడమిక్ డైరెక్టర్ శ్రీమతి పెనుగొండ భువన సింధుజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింధుజ మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో మొట్టమొదటి సర్టిఫికెట్ పదో తరగతిలోనే వస్తుందని మంచి తెలివితేటలు, క్రమశిక్షణ, అంకిత భావం, పట్టుదల, వంటి లక్షణాలు ఈ యొక్క దశలోనే అలమర్చుకోవాలని సూచించారు. అదే విధంగా కమ్యూనికేషన్ స్కిల్స్ లో కూడా పట్టుదల సాధించాలని ఆకాంక్షించారు. కమల పాఠశాల ప్రిన్సిపల్ యం.పీ. పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని కెరియర్ పట్ల అవగాహనను కలిగి ఉండాలని ఉన్నత స్థాయి ఆలోచనలు పెంపొం దించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించారు ఈ కార్యక్రమంలో కమల బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, కమల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, కమల సిబిఎస్ పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప్ రంజన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్ సుధాకర్‌లు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కేతగుడిపి కేదారేశ్వరుని సేవలో మాజీ ఎమ్మెల్యే అన్నా దంపతులు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామంలో సుప్రసిద్ధ శ్రీ గంగా పార్వతీ సమేత కేదారే శ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గిద్దలూరు మాజీ ఎమ్యెల్యే, మార్కాపురం YSRCP సమన్వయకర్త అన్నా రాంబాబు, దుర్గాకుమారి దంపతులు కుమారుడు అన్నా కృష్ణచైతన్య మనుమడు గౌతమ్,మనుమరాలు విహారిక ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకం అమ్మవారికి కుంకుమ పూజ చేశారు.వారితో పాటుస్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరాత్రి పర్వదినాన శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు






ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణ శివార్లలోని శిల్పారామంలో బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్, వేంపల్లి చిన్నారులచే శ్రీ శబరిష్ డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో చిన్నారులచే శివరాత్రి పాటలకు , సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించా రు.ఏకదంతాయ, వక్రతుండాయ, బంగారా బంగారా, బోలా శంకర, గందసిరి వనమాల, ధన ధన్ ధన ధన.. ధన్ ధన ధన ధనారె తదితర పాటలకు , సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీల దేవి, నృత్య శిక్షకుడు శబరిష్ ,పరిపాలనా అధికారి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామేశ్వరంలో ఘనంగా మహాశివరాత్రి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పెన్నానది తీరాన రామేశ్వరంలో వున్న శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం నుండే స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రసాద వితరణ, అన్నప్రసాద సేవ, సాయంత్రం దేవస్థానం నందు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం, రాత్రి 8 గంటలకు భక్తులకు అల్పాహారం, రాత్రి 9 గంటల నుంచి రామేశ్వరం పురవీధుల్లో స్వామి వారి గ్రామోత్సవం, తదుపరి రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో మహాన్యాస రుద్రాభిషేకం కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఈఓ, భక్తులు పాల్గొని స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పంచాయితినీటి కోసం అవస్థలు

ప్రజాభూమి ముద్దనూరు



స్థానిక మేజర్ పంచాయతీలోని ఏపీ డి సి ఎల్ ఫేజ్ ఆఫ్ జాబ్ కాల్ సెంటర్ ఆవరణంలోనూ ఇళ్లకు మూడు రోజులుగా పంచాయతీ సప్లై చేసే పంచాయతీని నీరు అందక అవస్థలు పడుతున్నారు. సిసి రోడ్లు వేస్తామని ముందు బాగానే ఉన్నా గోడలను పడగొట్టి వెళ్లారని ఆ సమయంలో నేల అడుగుభాగాన ఉన్న పైపులు పైపులు పగిలి సప్లై కి ఆటంకం కలిగిస్తూ ఉంటాయని వారు తెలిపారు. గత మూడు రోజులు ఉండి పంచాయతీ నీటి సప్లై చేసే సిబ్బందికి తెలిపిన వారు పట్టించుకోవడం లేదు అని వారు ఆపోతున్నారు. ఆవీధులను మరికొందరు తెలిసినవారిని పిలుచుకొని మరమ్మత్తుల ద్వారా నీరు అందేలా పనులు చేయించుకుంటారని వారు వాపోయారు. అయితే అక్కడే ఉన్న ఇరువురు వృద్ధ దంపతులు ఇంటి ఎదురుగా ఉన్న గోడను సిసి రోడ్లు వేసే వారు గోడను పడగొట్టి పోవడంతో ఇంటి ఎదురుగా పడిపోయిన రాళ్ళను తీసుకుని శక్తి లేకతీసుకోలేక ని నిస్తేజంగా ఉన్నామని వారు వాపోయారు. వెంటనే సంబంధిత అధికారులు అయినా స్పందించి మాకు నీరు అందిన చేయాలని అధికారులు కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి : హర నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

శివాయ నమ:, హరోంహర పాహిమాం, రక్షమాం అంటూ బుధ వారం ప్రొద్దుటూరు పట్టణంలోని శివాలయాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున వున్న అగస్తేశ్వరాలయం, పెన్నా నది తీరాన వున్న అమృతేశ్వరాలయం, రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, బొల్లవరం, బుద్దాయపల్లె, రాజీవ్ సర్కిల్, తదితర ప్రాంతాల్లో వున్న శివాలయాలలో వేకువజాము నుండే స్వామి, అమ్మవారి మూలవిరాట్టులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



అగస్త్యేశ్వరాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే



కాగా పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఉభయదారులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందించారు. రాత్రి కొవ్వూరు రమేష్ రెడ్డి దంపతులు అల్పాహారం అందజేశారు.

## స్వామి వారి కల్యాణికి పట్టు వస్త్రాలు సమర్పించిన కందిమల్లాయ పల్లె పుర సంస్థాన ప్రజలు

ప్రజా భూమి:బ్రహ్మంగారిమఠం

మహా శివరాత్రి రోజు శ్రీ మద్విరాట్ పోటులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి పట్టు వస్త్రాములు సమర్పించుటకు గాను పాతురు రామాలయం రచ్చ బండ దగ్గర నుండి స్వామి వారి కల్యాణమునకు పట్టు వస్త్రాలు ఇవ్వటం కొరకు ముఖ్య అధితులుగా అచ్చిలానంద ఆశ్రమం గురువులు వీరజానంద స్వాములవారు మరియు దత్తత్రేయ స్వామీ మరియు దేవాదయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ వారి



తో పాటు కందిమాల్లాయపల్లి పుర సంస్థానం ప్రజలు, భక్తులతో మేళా తాళాలు మంగళ వాయిద్యాలతో కందిమల్లాయ పల్లె పుర మాడ వీదుల లో కొత్త భాస్వాపురం చిన్న పిల్లల కోలాటలతో అంగరంగ వైభవంగా పట్టు వస్త్రాలు సమర్పించటం జరిగింది..



## అంగరంగ వైభవంగా గ్రామోత్సవం

### - గవిమల్లేశ్వరునికీ విశేష అలంకరణ, పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ దుర్గా గవిమల్లేశ్వరస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్ వెల్లడించారు. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం గవిమల్లేశ్వరునికీ విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామునే పోటెత్తారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ అర్చకుడు ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఉదయం



3 గంటల నుంచి పంచామృత అభిషేకం, అర్చన, మహా మంగళహారతి తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆలయాన్ని ప్రత్యేక పూలమాలలతో సుందరంగా అలంకరించినట్లు తెలిపారు. అనంతరం పట్టణ పురవీధుల్లో తాళమేలాలతో వైభవంగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు.

## నంగునూరు పల్లె శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సొంత నిధులతో మండలంలోని నంగునూరు పల్లె గ్రామ శివాలయం నందు నూతన కళ్యాణ మండపం నిర్మించిన నేపథ్యంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినాన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తన సొంత నిధులతో శివాలయము నందు నిర్మాణం జరిపినటువంటి నూతన కళ్యాణ మండపం నందు నేడు ఆ శివపార్వతుల మొదటి కల్యాణోత్సవం నిర్వహించే సందర్భంగా స్థానిక నంగునూరు పల్లె గ్రామ వైయస్ఆర్సీపీ నాయకుల ఆహ్వానం మేరకు నేడు శివపార్వతుల కళ్యాణోత్సవ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట




బంగారు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పల్లె గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుణం మంజూరు కావాలంటే కార్డు తీసుకోవాల్సిందే...!

### -మైక్రో ఫైనాన్స్ పరిశీలన సిబ్బంది జులుం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలో ఉన్న మైక్రో ఫైనాన్స్ సంస్థ గృహ రుణాల పేరుతో మోసం చేయడమే కాకుండా అందులో పనిచేసే సిబ్బంది రుణ మంజూరు కోసం పరిశీలనకు వెళ్లిన సమయంలో రుణాలు మంజూరు చేయాలంటే ట్రైడ్ రూపే కార్డులు కొనాల్సిందే అంటూ పేదలపై జులుం చెలాయిస్తున్నారు. సోమందేపల్లికి చెందిన మాబూసాబ్ తన కుమార్తె వివాహం కోసం డబ్బులు తక్కువ పడడంతో తన స్వాధీనంలో ఉన్న ఇంటిని పట్టణంలో మైక్రో ఫైనాన్స్ లో ఇంటిని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడానికి అక్కడ పనిచేసే సిబ్బందిని కలిశాడు. సిబ్బంది ఇతని ఇంటికి సంబంధించిన పత్రాలును పరిశీలన చేసి రుణం మంజూరు చేస్తామని, దానికి సంబంధించి రూ. 3వేలు చెల్లించడంతో పాటు తన ఇంటిని ఫైనాన్స్ సంస్థ పేరిట మార్టిగేజ్ చేసి ఇవ్వాలని తెలిపారు. రూ.15 వేల వరకు ఖర్చు చేసి వారు చెప్పిన విధంగా అన్ని నిబంధనలను పూర్తి చేశారు. ఫైనాన్స్ సంస్థ మార్టిగేజ్ చేసి ఇచ్చిన ఇల్లు అతనిదేనా అని ఫైనాన్స్ సంస్థ పరోక్ష సిబ్బందితో పరిశీలన చేయించారు. పరిశీలనకు వచ్చిన సిబ్బందికి ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే పరిశీలనకు వచ్చిన సిబ్బంది తమ వద్ద ఉన్న ట్రైడ్ రూపే కార్డు కొంటేనే మీకు రుణం మంజూరు అవుతుందని ఒత్తిడి చేస్తూ,





అవసరం లేకున్నప్పటికీ రూ. 2,500 తీసుకొని ఆ కార్డులను పేదలకు అంట గడుతున్నారు. నిజంగా ఆ కార్డు నుంచి ఎటువంటి ఉపయోగం లేదు. ఎక్కడ రుణాలు మంజూరు కావోనన్న భయంతో వేలాది రూపాయలు వెచ్చించి కార్డులను పేదలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఫైనాన్స్ సంస్థ ప్రాసెసింగ్ ఫీజు, మార్టిగేజ్, ఇతర ఫీజుల రూపంలో రూ. 3 లక్షలకు దాదాపు రూ. 28 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇది చాలా దన్నట్లు తీసుకున్న రుణానికి వడ్డీలపై వడ్డీ వేస్తూ పేదల నడ్డి విరుస్తున్నారు. ఫైనాన్స్ సంస్థ మంజూరు చేసిన రుణానికి, ఖాతాల్లో జమ చేసే రుణానికి కాస్త పోలిక సైతం ఉండదని, సిబ్బంది సూచించిన నెల వారీ కంతులు తప్పనిసరిగా చెల్లించకపోతున్నప్పటికీ సంవత్సరాలు గడిచిన అసలు తెగడం లేదని ఫైనాన్స్ లో తీసుకున్న రుణాగ్రస్తులు వాపోతున్నారు. ఫైనాన్స్ సంస్థపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని ఫైనాన్స్ లో రుణాలను తీసుకున్న బాధితులు వేడుకుంటున్నారు.

## గాయిత్రి పర్టిలిటి సెంటర్ టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాల ప్రక్కన, మెడినోవా హాస్పిటల్ దగ్గర వీర గాయిత్రి హాస్పిటల్ ప్రాంగణం నందు గాయిత్రి పర్టిలిటి సెంటర్ టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ ను బుధవారం ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను ఏర్పాటు చేసి ఈ అవసరం వున్న ప్రజలు నగరాలకు వెళ్లే అవసరం



లేకుండా సమయం, డబ్బు ఆదా చేసే ఆలోచన అభినందనీయమని తెలిపారు.



## శ్రీ భ్రమరాంబికమల్లికార్జున దేవాలయం మహాశివరాత్రి మహోత్సవం..!

ప్రజాభూమి, చంద్రగిరి:

నియోజకవర్గ పరిధిలోని తుమ్మలగుంట సమీపమున గల లక్ష్మీ శ్రీనివాస నగర్ రోడ్డు నందుగల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయం నందు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయముశ్రీ మల్లికార్జున స్వామి వారికి ఏకవార పంచామృత సుగంధ ద్రవ్యాలతో విశేష రుదాభిషేకము నిర్వహించి సువాసనలు వెదజల్లే పుష్పాలతో సింగారించి ధూప, దీప, నైవేద్య, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు సర్వదర్శన ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గం" లకు శివరాత్రి సందర్భముగాఆలయములో 2000 మందికిఅన్న ప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఏ. చెంగారెడ్డి మాట్లాడుతూ రాత్రి 11-30 నుండి 1-00గం " వరకు కలశ ఉద్వాసన,లింగోద్భవ కాల అభిషేకం నిర్వహించి అనంతరం ఏకాంత సేవ నిర్వహిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ ఉమాపతి రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ లీలా ప్రకాష్, మరియు ఉమామహేశ్వరరావు, ఉదయ్ కుమార్ రెడ్డి, బాలయ్య ఆలయ ప్రధాన అర్చకుడు దివాకర్ స్వామి, ధర్మ స్వామి, వంశీ స్వామిపాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677